

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,

బుధవారం 25, ఫిబ్రవరి 2026 16 పేజీలు


# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల నిర్వహణ

పరీక్షలకు హాజరుకానున్న వేల మంది విద్యార్థులు

జిల్లాలో పలు చోట్ల పరీక్ష కేంద్రాల ఏర్పాటు

ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు..

2లో

జిరాక్స్ సెంటర్లు మూసివేత.. పరీక్షకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : నేటి నుంచి జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, రేపటి నుంచి సెకండ్ ఇయర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు మొత్తం వేల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షలు ప్రశాంతంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు చేపట్టి నట్లు అధికారులు తెలిపారు.



# నాలుగు దశాబ్దాల ఉద్యమ చరిత్రకు తెర



లొంగిపోయిన మావోయిస్టు పార్టీ చీఫ్ దేవ్ జీ తెలంగాణా చీఫ్ దామోదర్ మాల్లా రాజిరెడ్డి నూనె నరసింహ రెడ్డి తెలంగాణా డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగుబాటు..

ముగిసిన మావోయిస్టు ఉద్యమ ప్రస్థానం

ఫలించిన ఎస్ఐబి పోలీసుల ప్రయత్నం..

నాలుగు దశాబ్ధాల మావోయిస్టు ఉద్యమ ప్రస్థానానికి నేటితో తెరపడింది.ఆపరేషన్ కగార్ లో భాగంగా మావోయిస్టు రహిత భారత్‌ను చూస్తారని మార్చి 31 కల్లా మావోయి స్టు ఏరివేతకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డెడ్ లైన్ విదించారు. మేధావులు సామాజిక వేత్తలు విప్లవ సానుభూతి పరులు ఉద్యమాన్ని నీరుగార్చడం సాధ్యమ య్యే పనేనా అని ప్రశ్నలు ఉత్పన్నం అయ్యాయి. వీటన్నటినీ అధికమించి మావోయిస్టు ఉద్యమాన్ని కూకటివేళ్లతో పెకలించింది.కేంద్ర ప్రభుత్వం అమిత్ షా విధించిన గడువు లోపే మావోయిస్టు అగ్రనేతలు నేతలు పార్టీ చీఫ్ తిప్పరి తిరుపతి ( దేవ్ జీ ) సెంట్రల్ కమిటి మెంబర్ మల్లా రాజిరెడ్డి ఆలియాస్ సంగ్రామ్ నూనె నర్సింహరెడ్డి తెలంగాణా చీఫ్ బడే చొక్కరావు (దామోదర్ )తోపాటు మరి కొందరు పార్టీ ముఖ్య నాయకులు దళ సభ్యులు గురువారం తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు.

2లో

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త



# రోగం ఒకటైతే చికిత్స మరోకటి..

కడుపులో కంతి అని వస్తే మూత్రనాళాలు కట్‌చేసిన వైనం

పొనుగోటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి భాగోతం

న్యాయం చేయాలంటూ బాధితురాలు ఆవేదన

2లో

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఒ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి రోగం నయం చేయాలని వస్తే సదరు వైద్యులు రోగం ఒకటి అయితే చికిత్స మరోకటి చేసి ఏకంగా మూత్రనాళాలు కట్‌చేసిన సంఘటన జిల్లా కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా యి. వివరాల్లోకి వెళితె.. బాధితురాలు కట్ల జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముడుపుగల్ గ్రామానికి చెందిన కట్ల జ్యోతి గత నెల 27న కడుపునొప్పితో మహబూబాబాద్ జిల్లాలోని పొనుగోటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి రాగా అక్కడి వైద్యులు స్కానింగ్ చేసి కడుపులో కంతి ఉందని ఆపరేషన్ చేయాలని చెప్పడంతో తిరిగి ఇంటికి వెళ్లిన జ్యోతి మూడు రోజుల తర్వాత 29న ఆసుపత్రికి వచ్చి గతంలో నాకు మూడు ఆపరేషన్‌లు అయ్యాయని వైద్యులతో చెప్పగా సదరు వైద్యులు ఎలాంటి ఇబ్బంది లేదు అని చెప్పి ఆపరేషన్ చేసి ఇంటికి పంపించారు.

## రోగం ఒకటి అయితే చికిత్స మరోకటి..

-కడుపులో కంతి అని వస్తే మూత్రనాళాలు కట్‌చేసిన వైనం

-పొనుగోటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి భాగోతం

-న్యాయం చేయాలంటూ బాధితురాలు ఆవేదన

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఒ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి రోగం నయం చేయాలని వస్తే సదరు వైద్యులు రోగం ఒకటి అయితే చికిత్స మరోకటి చేసి ఏకంగా మూత్రనాళాలు కట్‌చేసిన సంఘటన జిల్లా కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. బాధితురాలు కట్ల జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముదుపుగల్ గ్రామానికి చెందిన కట్ల జ్యోతి గత నెల 27న కడుపునొప్పితో మహబూబాబాద్ జిల్లాలోని పొనుగోటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి రాగా అక్కడి వైద్యులు స్కానింగ్ చేసి కడుపులో కంతి ఉందని ఆపరేషన్ చేయాలని చెప్పడంతో తిరిగి ఇంటికి వెళ్లిన జ్యోతి మూడు రోజుల తర్వాత 29న ఆసుపత్రికి వచ్చి గతంలో నాకు మూడు ఆపరేషన్లు అయ్యాయని వైద్యులతో చెప్పగా సదరు వైద్యులు ఎలాంటి ఇబ్బంది లేదు అని చెప్పి ఆపరేషన్ చేసి ఇంటికి పంపించారు. ఇక్కడి వరకు బానే ఉంది. ఆపరేషన్ అయిన వారం రోజుల తర్వాత మూత్రం రాక కడుపు ఉబ్బడంతో తిరిగి మరల అదే ఆసుపత్రికి వచ్చి వైద్యురాలిని సంప్రదించగా మరల ఇతర స్కానింగ్ సెంటర్‌కు పంపించగా ఆమె అక్కడ స్కానింగ్ చేయించుకొని రాగా సదరు వైద్యులు రిపోర్ట్‌ను చూసి మీ మూత్రనాళాలు కట్ అయ్యాయని వెంటనే మీరు నిమ్స్‌కు వెళ్లాలని అక్కడ ఆసుపత్రి ఖర్చులు అన్ని మేమే భరిస్తామని చెప్పి ఆసుపత్రి వైద్యులు అంబులెన్స్ మాట్లాడి నిమ్స్‌కు తరలించారు. అక్కడకు వెళ్లిన తర్వాత పొనుగోటి ఆసుపత్రి వైద్యురాలికి ఫోన్





చేయగా నెంబర్ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. బాధితురాలికి ఏం చేయాలో తోచక తిరిగి మహబూబాబాద్‌లోని పొనుగోటి ఆసుపత్రికి మంగళవారం ఉదయం 10 గంటలకు వచ్చి మీరు చేసిన ఆపరేషన్ తప్పు అని నిలదీయడంతో వైద్యురాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏం చేసుకుంటావో, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అనడంతో ప్రజాసంఘాలు, బంధువులతో రోడ్డుపై బైటాయించి ఆందోళన నిర్వహించారు. ఇప్పటికే నాకు పొనుగోటి ఆసుపత్రిలో రూ.80వేలు ఖర్చు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నా భర్త దేశం కోసం బార్డర్‌లో విధులు నిర్వహిస్తుంటే ఇక్కడి వైద్యులు నా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. నేను ఆసుపత్రికి ఎలా వచ్చానో అదేవిధంగా నాకు మెరుగైన వైద్యం అందించి అదేరీతిలో పంపాలని బాధితురాలు డిమాండ్ చేసింది. తనకు న్యాయం జరిగే వరకు ఆసుపత్రిలోనే ఉంటానని అన్నారు. ఇలాంటి దుస్థితి మరోకరికి రాకుండా ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. పోలీసులు జోక్యం చేసుకొని ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి ఆందోళనను విరమింపజేశారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల నిర్వహణ

పరీక్షలకు హాజరుకానున్న వేల మంది విద్యార్థులు

జిల్లాలో పలు చోట్ల పరీక్ష కేంద్రాల ఏర్పాటు

ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు..

జిరాక్స్ సెంటర్లు మూసివేత..

పరీక్షకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** నేటి నుంచి జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, రేపటి నుంచి సెకండ్ ఇయర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు మొత్తం వేల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షలు ప్రశాంతంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం పలు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ఫ్యాన్లు, సరైన వెలుతురు ఇదేవిధంగా చర్యలు చేపట్టారు. పరీక్ష సెంటర్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల కోసం ప్రతి కేంద్రం సమీపంలో హెల్త్ సెంటర్‌ను అందుబాటులో ఉంచారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంచారు. అనవసర గుంపులు, పరీక్ష కేంద్రాల వద్ద సభలు, సమావేశాలు ర్యాలీలు వంటివి లేకుండా పోలీసు లు నిషేధం విధించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా కొనసాగించనున్నారు. సిబ్బంది నియామకం పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు ప్రతి పరీక్ష కేంద్రంలో తగిన సంఖ్యలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేశారు. మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

### గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి:

విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని అధికారులు సూచించారు. హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని, పరీక్ష నిబంధనలు పాటించాలని కోరారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్ లను మూసివేయనున్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు విద్యార్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మొత్తంగా జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని ఇంటర్ విద్యాశాఖ అధికారి తెలిపారు.

### విద్యార్థులకు సహకరించండి :

పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు సరైన సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుంటే అటువంటి విద్యార్థులకు ప్రజలు సహకారం అందించి మానవత్వం చాటుకోవాల్సిన అవసరం ఉంది. ఎవరైనా విద్యార్థులు పరీక్ష సెంటర్ కు రావడానికి ఇబ్బందులు పడుతుంటే అటువంటి వారిని గుర్తించి తక్షణమే వారిని పరీక్ష రాసే సెంటర్ కు డ్రాప్ చేయడం వల్ల వారి భవిష్యత్తుకు సహకారం అందించిన వారు అవుతారు. పరీక్ష రాసే ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని "ప్రభాతవార్త" ఆకాంక్షిస్తూ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్.

## ఇంటర్, పదవ తరగతి పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయండి

విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

**ములుగు బ్యూరో ప్రభాతవార్త :** రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి కార్యదర్శి దా యోగితా రాణా, కృష్ణ ఆదిత్య, నికోలస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్, పద వ తరగతి పరీక్షల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ తదితర అంశాలపై సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని, సీఎస్ స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పకడ్బందీ తనిఖీ అనంతరం విద్యార్థులను కేంద్రాల్లో కి అనుమతించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల వాతావరణం కల్పించాలన్నారు. ప్రత్యేకించి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ అమలు పురోగతిని సమీక్షిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు కృషి చేయాలని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు. ములుగు జిల్లా నుంచి కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు గది నుంచి జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు పది కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 1981 మంది, ద్వితీయ సంవత్సరం లో 1860 మంది మొత్తం 3841 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు నిర్ణీత సమయం కంటే. ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలకు 20 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 3290 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఐ ఈ ఓ, డీఈవో, ఎన్పీడీసీఎల్ డి ఈ డిటిఓ, టీజీఎస్ఆర్టిసి డిఎం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నాలుగు దశాబ్దాల

## ఉద్యమ చరిత్రకు తెర

లొంగిపోయిన మావోయిస్టు పార్టీ చీఫ్ దేవ్ జీ

తెలంగాణా చీఫ్ దామోదర్ మాల్లా రాజిరెడ్డి

నూనె నరసింహ రెడ్డి తెలంగాణా డిజిపి శివధర్ రెడ్డి ఎదుట

లొంగుబాటు.. ముగిసిన మావోయిస్టు ఉద్యమ ప్రస్థానం

ఫలించిన ఎస్ఐబి పోలీసుల ప్రయత్నం..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** నాలుగు దశాబ్దాల మావోయిస్టు ఉద్యమ ప్రస్థానానికి నేటితో తెరపడింది. ఆపరేషన్ కగార్ లో భాగంగా మావోయిస్టు రహిత భారత్ ను చూస్తారని మార్చి 31 కల్లా మావోయిస్టు ఏరివేతకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డెడ్ లైన్ విధించారు. మేధావులు సామాజిక వేత్తలు విప్లవ సానుభూతి పరులు ఉద్యమాన్ని నీరుగార్చడం సాధ్యమయ్యే పనేనా అని ప్రశ్నలు ఉత్పన్నం అయ్యాయి. వీటన్నటినీ అధికమించి మావోయిస్టు ఉద్యమాన్ని కూకటివేళ్లతో పెకలించింది. కేంద్ర ప్రభుత్వం అమిత్ షా విధించిన గడువులోపే మావోయిస్టు అగ్రనేతలు నేతలు పార్టీ చీఫ్ తిప్పరి తిరుపతి ( దేవ్ జీ ) సెంట్రల్ కమిటీ మెంబర్ మల్లా రాజిరెడ్డి ఆలియాస్ సంగ్రామ్ నూనె నర్సింహారెడ్డి తెలంగాణా చీఫ్ బడే చొక్కారావు (దామోదర్ )తోపాటు మరి కొందరు పార్టీ ముఖ్య నాయకులు దళ సభ్యులు గురువారం తెలంగాణా డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేతలు లొంగుబాటుపై డిజిపి కార్యాలయం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. మావోయిస్టు అగ్రనేతల లొంగుబాటు ఎస్ఐబితో పాటు తెలంగాణా పోలీసులు గత 15రోజులుగా కృషిచేసారు. ఎట్టకేలకు వీరి శ్రమ ఫలించింది. తెలంగాణా పోలీసులు సాధించిన గొప్ప విజయంగా చెప్పవచ్చును. నేటితో మావోయిస్టు ఉద్యమ ప్రస్థానానికి తెరపడింది.

## డిజిపి ఎదుట లొంగిపోయిన తెలంగాణా చీఫ్ దామోదర్ నేటితో 28 ఏళ్ల ఉద్యమానికి తెర

మావోయిస్టు అగ్రనేత తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు ( దామోదర్ ) తెలంగాణా డిజిపి ఎదుట లొంగిపోయారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే బతుకమ్మ, ఎల్లయ్య కుమారుడైన బడే చొక్కారావు ఆలియాస్ దామోదర్తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఏటూరు నాగారం మండలం చిన్న బోయినపల్లిలో 10వ తరగతి పూర్తి చేసిన దామోదర్ ములుగు జిల్లా గోవిందరావుపేటలో ఇంటర్మీడియట్ చదువుతుండగా రాడికల్స్ స్టూడెంట్స్ యూనియన్ ప్రభావంతోపాటు అప్పటికే తన పెద్దనాన్న కుమారులు ఉద్యమంలో ఉండడంతో ఆకర్షితుడై1998లో పీపుల్స్ వార్ గ్రూపులో చేరారు. మొదట దళ సభ్యుడిగా ఎల్జీఎస్ కమాండర్ గా డిప్యూటీ కమాండర్ ఏటూరునాగారం ఏరియా కమిటీ కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేశారు. ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేయడంతో పాటు జిల్లా కమిటీ సభ్యుడిగా కొన సాగారు. ఖమ్మం, కరీంనగర్, వరంగల్ (కేకేడబ్ల్యు) కార్యద ర్శిగా, ఉత్తర తెలంగాణ డివిజన్ కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ పేల్చివేసిన ఘటనలో దామోదర్ ప్రధాన పాత్ర పోషించినట్లు తెలిసింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యాప నారాయణ అలియాస్ హరి భూషణ్ 2021 జూన్ 21 న కరోనాతో దండకారణ్యంలో మరణించారు. ఆ తర్వాత మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎంపిక విషయంలో దామోదర్ తోపాటు మారో సీనియర్ నాయకుడు ఆజాద్ పోటీపడ్డారు. దీంతో కొన్నాళ్లు చంద్రన్న ను ఇంచార్జిగా కొనసాగించి తదనంతరం దామోదర్ ను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియ మించింది. 2025 జనవరి 16న ఛత్తీస్ గఢ్ బీజాపూర్ జిల్లాలో దామోదర్ జరిగిన ఎన్ కౌంటర్ మృతి చెందారన్న వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ పేరుతో ఆయన మరణించరని ఒ లేఖ విడుదల అయింది. అయితే, దామోదర్ ఎన్ కౌంటర్ ను బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించలేదు. కాగా ఆయన ఎన్ కౌంటర్ నుంచి తప్పించుకున్నారని వార్తలు వచ్చాయి. దీంతో దామోదర్ సేఫ్ అని తేలింది. ఆయన తలపై ఛత్తీస్ గఢ్ లో రూ.50 లక్షలు, తెలంగాణలో రూ.25 లక్షల చొప్పున రివార్డులు ఉన్నాయి. అయితే, దామోదర్ భార్య సబిత 2018లో ఛత్తీస్గఢ్ జరిగిన ఎన్కౌంటర్లో చనిపోయారు. అలాగే తన పెద్దనాన్న కుమారుడు, పెద్దన్న బడే నాగేశ్వరావు అలియాస్ ప్రభాకర్ 1998లో ఎన్ కౌంటర్ లో చనిపోయారు. మరో సోదరుడు బడే రాంబాబు పోలీసుల ఎదుట లొంగిపోయి అనారోగ్యంతో మృతి చెందారు. ఇంకో అన్న బడే మురళి ఐటీడీఏ టీచర్ గా పని చేస్తూ ఉద్యమంలో చేరారు. ఆయన కూడా ఎన్ కౌంటర్ మృతి చెందారు. దామోదర్ లొంగుబాటుతో తెలంగాణాలో మావోయిస్టు ఉద్యమ ప్రస్థానానికి తెరపడింది. మావోయిస్టు రహిత తెలంగాణా గా నిలవనుంది.

## లైబ్రరీ సెస్‌వసూళ్లను వేగవంతం చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



**జనగామ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

లైబ్రరీ సెస్ వసూళ్లను వేగవంతం చేసి పెండింగ్ మొత్తాలను త్వరితగతిన వసూలు చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం జనగామ జిల్లాపరిధిలో లైబ్రరీసెస్ డిమాండ్, కలెక్షన్ బాకీల స్థితిపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లైబ్రరీసెస్ వసూళ్ల పురోగతి, పెండింగ్ బకాయిల వివరాలు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో సెస్‌వసూళ్ల స్థితిగతులపై సమగ్రంగా చర్చించారు. లైబ్రరీసెస్ వసూళ్లను వేగవంతంచేసి, పెండింగ్ మొత్తాలను త్వరితగతిన వసూలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి ప్రజలకు మెరుగైన గ్రంథాలయ సేవలు అందించేందుకు సెస్ వసూళ్లు కీలకమని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లైబ్రరీసెస్ వసూళ్లలో నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా, నిర్దేశిత లక్ష్యాలప్రకారం సమయపాలనతో వసూళ్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, డీపీవో, సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వ్యవసాయ యంత్రాలకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**



సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని అని వ్యవసాయశాఖ మండలఅధికారి విధ్యాకర్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో రైతులు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను పొందేందుకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చు. చిన్న, సన్నకారు, ఎస్సీ,ఎస్టీ,బిసి, మహిళా రైతులకు 50, ఇతర రైతులకు 40 వరకు రాయితీ లభిస్తుంది. దరఖాస్తులను స్థానిక ఏఈఓలు లేదా ఏఓలకు అందజేయాలి. దరఖాస్తు విధానం వివరాలు అర్హత, పట్టా పాస్‌బుక్ ఉన్న భూమి కలిగి ఉండాలి. కావలసిన పత్రాలు ఆధార్‌కార్డ్, పట్టా పాస్‌బుక్, బ్యాంక్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు. ఆర్‌సీ కాపీ అవసరం. స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి (ఎఈవో) లేదా వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. బచ్చన్నపేట మండలానికి వందబ్యాటరీస్ ప్రేయర్, 38పెట్రోల్ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, ఎంబి ప్లవ్, కేజీ వీల్స్ బ్రష్ కట్టర్స్, పవర్ విడర్స్ అందుబాటులో ఉన్నాయని, పూర్తి వివరాలకు వ్యవసాయశాఖ అధికారులను సంప్రందించగలరని తెలిపారు.

## ఉపాధిహామీ కూలీలకు కనీస వసతులు కల్పిస్తాం



**కొడకండ్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

జాతీయ ఉపాధిహామీ పథకంద్వారా ఉపాధిపనులు చేస్తున్న కూలీలకు కనీస వసతులను కల్పిస్తామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులను ఎంపిక చేసుకోవడం, పనిప్రదేశంలో తీసుకుంటున్న జాగ్రత్తలను గురించి తెలుసుకున్నారు. కనీస పనిదినాలను కూలీలకు అందించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల సంక్షేమంకోసం పెద్దపీట వేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశ్వస్వినిరెడ్డి సహకారంతో గ్రామంలో ఈజీఎస్ కింద రోడ్లు, డ్రైనేజీలు, ఫార్మేషన్ రోడ్లు, ఇతర అభివృద్ధి నిర్మాణ ఇతర పనులను మంజూరు కాబోతున్నాయన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోయేందుకు ప్రజలు అందరూ భాగస్వామ్యం, సహకారం కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధిహామీ మేట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ నేరస్తుని అరెస్ట్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఓ నేరస్తుడిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను స్థానిక పోలిస్టేషన్‌లో నెక్కొండ సీఐ శ్రీనివాస్ ఎస్ఐ రాజేష్‌రెడ్డిలు మంగళవారం వెల్లడించారు. మండలంలోని కందిగడ్డతండాకు చెందిన అంగన్వాడీ టీచర్ ఈ నెల 12న నెక్కొండ బ్రిడ్జి గూడూరు క్రాస్‌రోడ్డు వద్ద ఉందన్నారు. ఇదే క్రమంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం రాములుతండా గ్రామ శివారు చిర్రకుంట తండాకు చెందిన బానోతు ఈరు అనే వ్యక్తి నెక్కొండ రైల్వే స్టేషన్ నుండి తిరిగి వెళుతున్నాడన్నారు. అట్టి మహిళకు లిఫ్ట్ ఇచ్చి కందిగడ్డ సమీపంలో వదిలి మాటు వేశాడన్నారు. వాహనం దిగి నడుచుకుంటున్న వెళుతున్న మహిళను క్రింద పడేసి మెడలో ఉన్న సుమారు నాలుగు తులాల పుస్తెల తాడును ఎత్తుకెళ్లాడన్నారు. దీనిపై చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, టీసీఎస్ పోలీసుల సహకారంతో ముమ్మరంగా గాలింపు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తిమ్మరాయినిపహాడ్ క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సదరు వ్యక్తి అనుమానస్పదంగా కనిపించాడన్నారు. విచారణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఘటనకు పాలనపడింది తానే అని నిందితుడు ఒప్పుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి దొంగలించిన నాలుగు తులాల బంగారు పుస్తెల తాడు, ఒక సెల్ఫోన్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని అతనిని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. చాకచక్యంతో పది రోజుల వ్యవదిలోనే నిందుతుడిని పట్టుకోవడం పట్ల స్థానిక ఎస్ఐ రాజేష్‌రెడ్డి, సిబ్బందిని అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**దుగ్గొండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన గోవిందు సారమ్మ మంగళవారం మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు అనిత రవీందర్‌ను పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ పరామర్శలో నగనబోయిన కట్టయ్య, జంగ రంగారెడ్డి, నర్ర రమణారెడ్డి, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, నల్ల శ్యామ్‌సుందర్‌రెడ్డి, జంగ రాజిరెడ్డి, ఇదే గ్రామానికి చెందిన కత్తుల లచ్చుమ్మ ఇటీవల మృతిచెందారు. కుమారుడు కట్టమల్లు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు పరామర్శించి ఓదార్చారు. మృతురాలి కుటుంబానికి ఐదు వేల రూ. ఆర్థిక సహాయం అందించారు. ఈ పరామర్శలో నాయకులు నగనబోయిన కట్టయ్య, జంగ రంగారెడ్డి, నర్ర రమణారెడ్డి, గుడిపెల్లి జనార్థన్‌రెడ్డి, జంగ రాజిరెడ్డి, ఊకంటి గోపాల్‌రెడ్డి, జంగ బాల్‌రెడ్డి, బలబద్ర రమేష్, ఓరుగంటి అశోక్, మామిడాల వేణు, బండారి స్వప్న రమేష్, ఏడెల్ల అనిత రాజేందర్, పుప్పాల రాజిరెడ్డి, తప్పెట లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.




## ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజీరు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన కౌడగాని రాజీరు నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా చైర్మన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ ఇందుకు సంబంధించిన నియమకపత్రాలు అందించారు. రాజీరు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ రాష్ట్ర సాధన కోసం ఎంతో శ్రమించారు. అలాగే ఉద్యమకారుల సంఘాన్ని ఏర్పాటు చేసి పలు బాధ్యతలు నిర్వహించారు. ఈయన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాగా తన ఎన్నికకు సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజినీకాంత్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి తోపాటు జిల్లా మండల బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉద్యమకారులంత ఎల్లప్పుడూ ఐక్యతను చాటుకోవాలని సమస్యల పరిష్కారం హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని రాజీరు పేర్కొన్నారు.



## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నెక్కొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ గమ్యాలను సురక్షితంగా చేరుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎస్ఐ ఎం.మహేందర్ అన్నారు. మంగళవారం సిపి వరంగల్ ఆదేశాల మేరకు, ప్రతి నెల చివరివారం నిర్వహించే అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నెక్కొండ పోలీసుల ఆధ్వర్యంలో నెక్కొండ సెంటర్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాహన దారులు పాటించవలసిన ట్రాఫిక్ నిబంధనలు, వాటిని అతిక్రమిస్తే జరిగే పరిణామాలపై వివరించారు. హెల్మెట్ అవగాహన కలిగిస్తూ వాహనదారులు వాహనాలు నడిపే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాన్ని నివారించవచ్చునని, రోడ్డు ప్రమాదాలు సంభవించిన తర్వాత బాధపడటంలో అర్థం లేదన్నారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# దేవుడి ఆశీస్సులతో శ్రీనుబాబు ప్రజాసేవలో ముందుకు సాగాలి

**జన్మదినోత్సవం సందర్భంగా కాళేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు**

**పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

మహదేవపూర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో అభిషేకం, అర్చనలు నిర్వహించి శ్రీనుబాబు



ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని స్వామివారిని ప్రార్థించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక శాంతి హోమాలు, వేదమంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహించారు. శుభనంద అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి చెందాలని వారు పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...దుద్దిళ్ల శ్రీను బాబు ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయనపై దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, మాజీ దేవస్థాన డైరెక్టర్లు మెంగాని అశోక్, గందేసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, మాజీ సర్పంచ్ బందెల సత్తమ్మ, వార్డ్ సభ్యులు లేతకారి కవిత, బొల్లం రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవెల్లి నాగరాజు, మాచర్ల కిరణ్,మాచర్ల అరుణ్, దూది వెంకటస్వామి, నగునూరి రమేష్, కొండ్ర శ్రీనివాస్, కంకణాల బాపు, సంతోష్, నబి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మల్హర్ రావు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల అకాల మరణం చెందిన కొంతం బొంద్యాలు దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు హాజరయ్యి ఐ.టి, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి 50కేజీ ల బియ్యం సహాయంగా అందించడం జరిగింది, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ , గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ లక్ష్మి రాజు, మరియు గ్రామ మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## సిపిఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

భూపాలపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎన్నికైన బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్ లకు సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్ లకు, సిపిఐ 24 వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన వేముల జ్యోతి శ్రీకాంత్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ బుర్ర కొమురయ్య మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ అనేక సంవత్సరాల అనుబంధం ఉందని, గతంలో అనేక సార్లు పొత్తులో పోటీ చేయడం జరిగిందని, ఈ సిపిఐ కొత్తలో భాగంగా నే ఈరోజు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో పదవిలో ఉన్నానని, ప్రభుత్వ సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని కార్మిక సమస్యలను పరిష్కరిస్తాను తెలిపారు. వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీలతోనే ఈరోజు 15 వార్డులో గెలవడం జరిగిందని ఎమ్మెల్యే సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసే విధంగా మీ సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి శ్రీనివాస్, ఆసిఫ్ పాషా, సతీష్,ఘోషం, కరిముల్ల పాల్గొన్నారు.

## రజకులపై దాడిని ఖండించిన జంగేడు గ్రామస్తులు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో దేవాలయంలో పూజలు చేయడానికి వచ్చిన రజక కుటుంబంపై దాడి చేసి రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని జంగేడు రజక సంఘం నాయకులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.. అగ్రకుల రెడ్ల దాడిలో మరణించిన చిన్నారి మోనిక ఆత్మ శాంతికి కోవత్తుల ర్యాలీ నిర్వహించారు.. గ్రామ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చాకలి కులస్తులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

టేకుమట్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో రజక సంఘం మండల నాయకులు నిమ్మల స్వామి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు పలుకుతూ అనంతరం వారు మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఈనెల 18 నా మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక కుటుంబం స్వామివారి దర్శనం కోసం టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారని. గ్రామ సర్పంచ్, పెత్తందారులు రజాకులను దుష్ప్రచారం చేస్తూ. విచక్షణ రహితంగా దాడి చేసి అసభ్య పదజాలాలతో దూషించి, రెండు నెలలు నిండిన పసిపాపను నిర్దాక్షణంగా అతికిరాతకముగా తన్ని చంపిన. అగ్రకులాల పెత్తందారులకు పోలీసు అధికారులు కొమ్ముకాస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణిగుంట శంకర్ మాదిగ, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సంఘీ రవి, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు మచ్చ పైడి మాదిగ, జంగంపల్లి సారయ్య, నిమ్మల స్వామి, నడికోట రమేష్, వైనాల సంపత్, టేకుమట్ల మాజీ ఉప సర్పంచ్ నిమ్మల శ్రీధర్, చీకటి కుమారు, కంచర్ల మహేష్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

రేగొండ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



కుల అహంకారంతో రెండు ఏళ్ల పసి పాపను తొక్కి చంపిన నేరస్తులను వెంటనే కఠినంగా శిక్షించాలని రావణ్ సిద్దార్థ యూత్ ప్రధాన కార్యదర్శి పారానందుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పారునందుల రమేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత మూడు రోజుల క్రితం నాగర్ కర్నూలు జిల్లా కుమ్మర గ్రామంలో దైవదర్శనం విషయంలో మీరు తక్కువ జాతికి చెందినవారు అంటూ చాకలి కులస్తులపై రెడ్డి కులస్తులు దాడి చేయడంపై రమేష్ తీవ్రంగా ఖండించారు. గుడిలోకి రావద్దంటూ చాకలి కులస్తులపై దాడి చేయడం కాకుండా, రెండు ఏళ్ల పసిపాపను కాళ్లతో తొక్కి చంపడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తూ పసిపాపను చంపిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, లేనియెడల యూత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర, జెన్కో సిఎండి

రేగొండ,ప్రభాతవార్త ఫిబ్రవరి 24 :



కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జెన్కో సిఎండి వరుణ్ రెడ్డి దర్శనం చేసుకున్నారు. మంగళవారం కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జెన్కో సీఎం డి వరుణ్ రెడ్డి సందర్శించారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిఎండి వరుణ్ రెడ్డికి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి ఆలయ చైర్మన్ శాలువాతో సన్మానించారు. నూతనంగా నిర్మించిన ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జెన్కో సీఎండి వరుణ్ రెడ్డికి చూపించారు. ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాటారంలో మిన్నంటిన దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండలకేంద్రమైన కాటారంలో మంగళవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. నియోజకవర్గ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్న శ్రీనుబాబుకు మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చుతూ ఘనంగా కేక్ కట్ చేశారు. జన్మదినం సందర్భంగా స్థానిక ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే, పలు ప్రాంతాల్లో పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీను బాబుపై ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ కొంతమంది అభిమానులు వినూత్నంగా బియ్యం గింజలతో ఆయన చిత్రాన్ని రూపొందించడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ.. దుద్దిళ్ల శ్రీపాద రావు వారసత్వాన్ని పునికిపుచ్చుకుని, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అండగా ఉంటూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శ్రీను బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



## రజకులపై దాడిచేస్తే ఖబడ్దార్

**తరిగొప్పుల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**



రజక కులపై దాడులు పెరిగిపోతున్నాయని రజక సంఘం మండల అధ్యక్షుడు పాండ్యాల రాజు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తాజాగా నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొందరు రజక కులస్తులను కించపరచడమే కాకుండా, రెండు నెలల పసికందును బలి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన నిందితులను తక్షణమే గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెద్ద కులాలమని అహంకారంతో విర్రవీగి పోయి రెండునెలలు చిన్నారిని తన్నడం దారుణం అన్నారు. త్వరగా పోలీసులు నిందితులను అరెస్టుచేసి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రజకులమంతా ఏకమై రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతామని హెచ్చరించారు.

## రజకులపై దాడిచేసిన వారిపై చర్యతీసుకోవాలి



**దేవరుప్పుల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

రజకులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని రజక సంఘం మండలాధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం దేవరుప్పుల మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద రేఖ సంఘం ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులపై దాడులు పెరిగిపోతున్నాయని, తాజాగా నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొందరు రజక కులస్తులను కించపరచారన్నారు. అంతేకాకుండా రెండు నెలల పసికందును బలి తీసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన నిందితులను తక్షణమే గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రజకులంతా ఏకమై రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రజక ప్రతినిధులు సింగారపు రమేష్, రెడ్డిరాజుల నారాయణ, సోమయ్య, యాదగిరి, సత్తయ్య, రమేష్, యాకయ్య, నర్సయ్య చంద్రశేఖర్, కిష్టయ్య, అశోక్, రామలక్ష్మి, సరోజ, భోనగిరి శ్రీను, రమేష్, యాదగిరి పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు మండల పంచాయతీ ఉద్యోగుల వినతి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి పనులు చేస్తున్న వివిధ కేటగిరీలకు సంబంధించిన ఉద్యోగుల అందర్నీ రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బచ్చన్నపేట ఎంపీడీవో మమతా భాయ్‌కి ధర్నాకు సంబంధించి వినతి పత్రం అందించారు. సమస్యల పరిష్కారంలో భాగంగా ఈనెల 25న జనగామ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని సంఘం నేతలు కోరారు. కార్యక్రమంలో కారోబార్లు కాళ్ల ప్రభాకర్, కొమరెల్లి శ్రీనివాస్, గొల్లపల్లి బాబు గౌడ్, ముక్క నాగయ్య, వనం చంద్రశేఖర్, గుజ్జుక శ్రీనివాస్, కొరివి శ్రీనివాస్, కొండ లలిత, శ్యామల, టేకులపల్లి రాజు, సిబ్బంది దయాకర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుచేయాలి



**దేవరుప్పుల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ సిబ్బంది మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచంద్రం డిమాండ్ చేశారు. మంగళవారం దేవరుప్పుల ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఆయన సూపరింటెండెంట్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో గ్రామాలలో పారిశుధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్ల నిర్వహణ డంపింగ్ యార్డ్ నిర్వహణ స్మశాన వాటిక తదితర అనేక పనులలో నిత్యంసేవ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిబ్బందికి ప్రతినెలా వేతనాలు చెల్లించడం లేదని పంచాయతీ కార్మికులు చాలా దుర్భరస్థితి అనుభవిస్తున్నారన్నారు. ప్రజలకు నిత్యం సేవలుచేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రెండునెలల బకాయి వేతనాలు రిలీజ్ చేసి వెంటనే చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని 51 జీవోను సవరించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. గత పిఆర్సిలో పంచాయతీ కార్మికులను తీసుకోకపోవడం వలన అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండో పిఆర్‌సిలో పంచాయతీ ఉద్యోగ కార్మికులను తీసుకొని వేతనాలను పెంచాలని ఆన్లైన్లో నమోదు కాని కార్మికులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పోరండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రజకులపై దాడిచేసిన వారిని శిక్షించాలి

**నర్మెట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నర్మెట రజకసంఘం నాయకులు కనకయ్య, నరసింహులు, యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం నర్మెట మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కుమ్మెర జాతరకు వచ్చిన రజకులపై అగ్రవర్ణాల నాయకులు కులదురంకాహారంతో దాడిచేసి ఓ చిన్నారిపాప మృతికి కారణమయ్యారన్నారు. వారిని వెంటనే అరెస్టుచేసి కఠినశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సంపత్, సత్యనారాయణ, మల్లేష్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ




**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ పట్టణాని కి చెందిన పేద మహిళ కాకి అర్పిత కు దాత ఊరే ఇందిరా దంప తులు మంగళవారం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ల ఆధ్వర్యంలో సాయిబా బా కళ్యాణ మండపం లో రూ 7,000 విలువగల కుట్టు మిషన్ అందజేశారు. అలాగే మరో పేద కుటుంబం నరసింహులు కు 25 కేజీల బియ్యం, కూరగాయలు అంద జేశారు. ఈ కార్యక్రమం లో తమ్మన సుజాత నాగేశ్వర రావు, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కరాలపాటి పాపారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, కోశాధికారి కాలంగి నరసింహారావు, వనితా క్లబ్ లెజెండ్ జోనల్ అధ్యక్షురా లు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెచ్చా శ్యామల, కోశాధికారి ఆరేటి వెంకటలక్ష్మి, త్రిపురమళ్ళ అంజయ్య, కామిశెట్టి శేఖర్ ఉప్పలంచు సతీష్, బూరుగు శ్రీనివాసరావు, చేపూరి అనంత రాములు, నరసింహారావు, దయాకర్, ప్రవీణ్, పెండ్యాల నాని, మట్టపల్లి శ్రీమన్నారాయ ణ, రాధ, పద్మావతి, శ్రీదేవి, గర్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్లలో శ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి

### ఘనంగా బోగ్ బండార్



**నేరేడుచర్లపిబ్రవరి 23 ప్రభాతవార్త**

నేరేడుచ ర్లలో మంగళవారం గిరిజన ఐక్యవేదిక నాయకుల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ నందు భోగ్ బండార్ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు నేరేడుచ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1739 ఫిబ్రవరి 15న ఆంధ్రప్రదేశ్‌లోని సేవాగఢ్ (గుత్తి సమీపం)లో జన్మించిన సేవాలాల్, అహింసా సిద్ధాంతం, ప్రకృతి ఆరాధన, స్త్రీ గౌరవం, సమాజ సేవ వంటి మహోన్నత విలువలను బంజారా జాతికి బోధించి ఆచరణలో చూపించిన ఆదర్శ పురుషుడని పేర్కొన్నారు, ఆయన బోధనలు యావత్స మాజానికిమార్గదర్శకమని:హింసను త్యజించండిస్త్రీలను గౌరవించండిజంతు బలులను నివారించండిప్రకృతిని కాపాడండివరకట్నానికి వ్యతిరేకంగా పోరాడండిగోర్ బోలి భాష, సంప్రదాయాలను రక్షించండిబలహీనులకు తోడుగా నిలవండిబంజారా జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, మూఢనమ్మకాల నుండి విముక్తి కల్పిస్తూ, అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు ,హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ ప్రాంత చరిత్ర కూడా బంజారా సమాజంతో ముడిపడి ఉందని. సేవాగఢ్ నుండి పోహారాగఢ్ వరకు ఆయన ఆధ్యాత్మిక యాత్ర బంజారా సమాజానికి చిరస్థాయిగా నిలిచిందని.తెలంగాణ ప్రభుత్వం కూడా సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా గుర్తించి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక నాయకులుఆర్ కోటేశ్వరావు నాయక్ బి మంగమ్మ కోటి నాయక్ రామావత్పాండు నాయక్ ఎల్ శ్రీను నాయక్ ఆర్ కిరణ్ నాయక్ బి సైదా నాయక్ ఆర్ నరి నాయక్ ఏ అంజి నాయక్ ఆర్ మంగ్య నాయక్ ఏ అంజి నాయక్ బి నాగరాజు ఆర్ సైదమ్మ సైదా నాయక్ బి శ్రీధర్ నాయక్ ఆర్ మేఘ్య నాయక్ ఆర్ నరేష్ నాయక్ ఆర్. శ్రీ రాములు నాయక్ వాలియా నాయక్ సైదా నాయక్ టోప్రా ఏ శ్రీధర్ బంజారా మహిళలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీస్వయంభూకు 45లక్షల 43వేల 657రాబడి

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 24ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో మంగళవారం మహాశివరాత్రి కళ్యాణమహోత్సవముల, బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర హుండీలను లెక్కింపుచేసారు. భక్తుల కానుకలు హుండీల ద్వారా 12 లక్షల 38వేల 647 దర్శనం టిక్కెట్ల ద్వారా 15లక్షల 71వేల 460, తైబజారు ద్వారా 10 లక్షల 68వేల 550, కొబ్బరికాయల, ప్రసాదముల అమ్మకం హక్కుల పాటద్వారా 6లక్షల 65వేలు మొత్తం మీద మహాశివరాత్రి సంధర్భముగా దేవాలయమునకు 45లక్షల 43వేల 657 రూపాయలు రాబడి వచ్చిందని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వము నుంచి 1కోటి రూపాయల నిధులు ఇప్పించారు. మొత్తంమీద ఈ మహాశివరాత్రికి ఆలయమునకు 1కోటి 45 లక్షల 43వేల 657 రూపాయలు నిధులు సమకూరాయి. ఈ కార్యక్రమాలలో అసిస్టెంట్ కమీషనర్ భాస్కర్, తహాశీల్దార్ నూకల రాజేంధ్రరెడ్డి, స్థానిక సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, వేదపండితులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయి మహేశ్ శర్మ, ధర్మకర్తలు వరగాని నాగరాజు, బీసం రామసైదులు, కందుల రాజారావు, ముడెం శ్రీనివాసరెడ్డి, బారెడ్డి వెంకటరెడ్డి, ముడెం అంజిరెడ్డి, బుస్సా రామారావు, వేముల వెంకటనా రాయణ, సంగెం రామక్రిష్ణ, బేతా రవీంధ్రరెడ్డి, చినపంగు దేవమణి, మక్కా యలమంద, పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

**ములుగు బ్యూరో ప్రభాతవార్త** ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్ ఇంటర్మీ డియట్, పదవ తరగతి పరీక్షల నిర్వ హణపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.తేదీ. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి నెలబుధవారం 18వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, అలాగే తేదీ. మార్చి14. శనివారం నుంచి ఏప్రిల్ గురువారం 16వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో 1981 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలు, 1860 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ చీటింగ్ వంటివి జరగకుండా చూడటానికి ముగ్గురు అధికారుల బృందంతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ , ఇద్దరు అధికారులతో కూడిన ఒక సిట్టింగ్ స్క్వాడ్ టీమ్ ను ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థులు



సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా సమయానికి ప్రత్యేక బస్సులను సిద్ధం చేసినట్లు,ఏటూరు నాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి తుపాకుల గూడెం నుంచి ఏటూర్ నాగారం వరకు, వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు పేరూరు నుంచి వాజేడు వరకు, వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు వెంకటాపురం నుంచి వాజేడు వరకు, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జాకారం పరీక్షలు రాసే విద్యార్థులకు జగ్గన్నపేట నుంచి జాకారం వరకు, టీజీ ఎమ్మెస్ బండారుపల్లి లో పరీక్షలు రాసే విద్యార్థులకు జగ్గన్నపేట నుంచి బండారుపల్లి వరకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడ్వాయి పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసే విద్యార్థులకు బీరెల్లి రంగాపూర్ నుంచి తాడ్వాయి వరకు ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు కేవలం హాల్టికట్ తప్ప ఎలాంటి వస్తువులను తీసుకు వెళ్లడానికి అనుమతి లేదని, తమ వస్తువులను భద్రపరచడానికి క్లోక్ రూమ్ సిద్ధం చేశామని,పరీక్ష కేంద్రాల సమీపంలోని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బి.ఎస్.ఎన్ సెక్షన్ 163 ( సి ఆర్ పి సి 144) అమలు చేయాలని, జిరాక్స్ దుకాణాలు మూసి వేయాలని అన్నారు.పరీక్ష కేంద్రం వద్ద పరీక్ష పత్రాల తరలింపులో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, అన్ని పరీక్ష కేంద్రా లలో విద్యార్థులకు త్రాగునీరు సౌకర్య వంతమైన బెంచి లను , లైటింగ్, వైద్య శిబిరం తదితర వసతులను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల విషయంలో విద్యార్థులకు సందేహాలు తలెత్తితే ప్రత్యేకంగా డిస్టిక్ కంట్రోల్ రూమ్ 9390959967,6281556365 నెంబర్ లను సంప్రదించవచ్చని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8:30 నిమిషాలకే చేరు కోవాలని మధ్యాహ్నం 12 గంటల కు పరీక్ష పూర్తి అయిన తరువాతనే పరీక్షా కేంద్రాల నుంచి బయటికి వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఐ ఈ ఓ, డీఈవో, ఆర్టీసీ డిప్యూటీ మేనేజర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ములుగు వార్త

## స్వచ్ఛత హరిత విద్యాలయ 202526 రేటింగ్‌లో ములుగుపల్లి పాఠశాల ముందంజ...

**మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

స్వచ్ఛత హరిత విద్యాలయ 202526 రేటింగ్‌లో మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల (జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విభాగం) జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయి అవార్డు ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ రాజేందర్ చేతుల మీదుగా అందుకోవడం గర్వకార్యమని ప్రధానోపాధ్యాయుడు కె. సాంబశివరావు తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ ఎడ్యుకేషన్ ద్వారా వివిధ ఉన్నత పాఠశాలలకు నీటి వసతులు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్, బిహేవియర్ చేంజ్, కెపాసిటీ బిల్డింగ్, మిషన్ లైఫ్ కార్యక్రమాల ఆధారంగా రేటింగ్ ఇవ్వబడింది. ఈ రేటింగ్‌లో ములుగుపల్లి ఉన్నత పాఠశాల 94.40 శాతం మార్కులతో జిల్లాలోనే అగ్ర స్థానం స్వీకరించిందని హెడ్‌మాస్టర్ సాంబశివరావు వివరించారు.ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పోటీపడడానికి సిద్ధంగా ఉన్నామని, ఉపాధ్యాయుల సహకారం, స్కావెంజర్స్ పనితీరు వల్లే ఈ విజయం సాధ్యమైందని ప్రధానోపాధ్యాయుడు చెప్పారు. ఈ జిల్లా స్థాయి అవార్డు రావడం పట్ల మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పురుషోత్తం, సునీత, శ్రీనివాస్, ఉపాధ్యాయులు బృందం దాసరి రాజేంద్ర ప్రసాద్, ఏ. అనిల్ నాయక్, సక్కరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, సుంకు చంద్రకళ, పెనుకుండ్ల యాదగిరి, గొంతి సుధాకర్ రెడ్డి, పోడేటి వెంకటేశ్, ఆర్ట్ టీచర్ బోనాల వెంకటేష్, సీఆర్‌పీ బాబు రెడ్డి, విద్యార్థులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

---

## శంకరంపల్లిలో ఘనంగా శ్రీను బాబు జన్మదిన వేడుకలు..

### పాఠశాల విద్యార్థులకు కేక్, పండ్ల పంపిణీ..

### పాల్గొన్న సర్పంచ్ కిషన్ నాయక్, ప్రజాప్రతినిధులు

**కాటారం , ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** మండలంలోని శంకరంపల్లి గ్రామ పంచాయతీలో శ్రీను బాబు జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. శంకరంపల్లి సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయ కులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీను బాబుకు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థు లకు కేక్ ముక్కలు మరియు అరటిపండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.. శ్రీను బాబు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిరంతరం ప్రజా సేవలో




ముందుండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ టేకు సంతోష్, రేగులగూడెం సర్పంచ్ ఆమని సురేష్, నాయకులు కస్తూరి మల్లయ్య, జగరీ ఓదెలు, గుమ్మడి తిరుపతి, చిగురు రమేష్, మార్క రమేష్, ఉప్పల సదానందం, కుంట శంకర్, కోడూరి సంతోష్, వేల్పుల రాజమల్లు, బానోత్ లాలూ, బానోత్ రాజు నాయక్, ప్రవీణ్ నాయక్, నితిన్ నాయక్, అజ్మీరా శ్రీకాంత్ నాయక్, గెల్ల రాజు, నరేష్ మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

## చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మానం

**భూపాలపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవా ర్త**



భూపాల పల్లి మున్సిపాలిటీ నూతన చైర్మన్ ఎన్నికైన బుర్ర కొము రయ్య, వైస్ చైర్మన్ గా ఎన్నికైన అంబాల శ్రీనివాస్ లను మంగళవారం వారి ఛాంబర్ లో నేతకాని కుల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేసి, శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుమాస భూమయ్య, ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ బౌతు రాజేష్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ గోగుల మదన్ మోహన్, అధికార ప్రతినిధి జడి సరేష్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు బౌతు విజయ్ కుమార్,జిల్లా యూత్ అధ్యక్షుడు బౌతు రమేష్, భీమ్ సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు దుర్గం బిక్షపతి , బెంబడి వెంకట స్వామి పాల్గొన్నారు.

---

## కొమ్మాల జాతర బ్రహ్మోత్సవాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష

**గీసుగొండ ఫిబ్రవరి24 ప్రభాతవార్త.**

గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు తేదీ మార్చి ఫిబ్రవరి 3 నుంచి మార్చి 8 వరకు వైభవంగా నిర్వ హించడం జరుగుతుందని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పోలీస్, ఆరోగ్య, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ, పౌర సంబంధాల, అగ్నిమాపక, ఎక్సైజ్ తదితర శాఖలు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.జాతర సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో విద్యుత్ అలంకరణలు, చలువ పందిళ్లు, క్యూ లైన్లు, త్రాగునీటి సదుపాయం, అన్నదాన కార్యక్రమాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, వైద్య శిబిరాలు, శానిటేషన్ చర్యలు సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జాతర ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా పౌర సంబంధాల శాఖతో సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆలయ కార్యనిర్వాహక అధికారిని సూచించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవో సుమ, గీసుగొండ తహసీల్దార్ రియాజుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



---

## ఉపాధి హామీ పథకంలో కాంపౌండ్ నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్



**గీసుగొండ ప్రభాతవార్త.** గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, కాంపౌండ్ నిర్మాణం వల్ల ప్రజలకు సురక్షితమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే ఈ పనుల ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు గ్రామ మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమ్య కుమారి, గ్రామ పెద్దలు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మహాముత్తారం ఉపాధ్యాయులు..

**అనారోగ్యంతో ఉన్న తోటి ఉద్యోగికి రూ.లక్షకు పైగా ఆర్థిక సాయం**

**మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** తోటి ఉద్యోగి ఆపదలో ఉన్నాడని తెలిసి మహా ముత్తారం మండల ఉపాధ్యాయ లోకం కదిలి వచ్చింది. మండల విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న మంగళారం శ్రీనివాస్ ఇటీవల తీవ్ర గుండెనొప్పితో కరీంనగర్‌లోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం ఆయన ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ ఏకమై తమ వంతుగా రూ. 1,01,116 (అక్షరాలా లక్షా వెయ్యి నూట పదహారు రూపాయలు) విరాళాన్ని సేకరించారు. ఈ విరాళాన్ని మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. సమాజానికి ఉపాధ్యాయులు ఆదర్శం...ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. తోటి ఉద్యోగి కష్టాల్లో ఉన్నప్పుడు స్పందించి ఆర్థిక సాయం చేయడం ఉపాధ్యాయుల మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. సమాజంలో నూతన మార్పును తీసుకువచ్చే దిశగా ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐతే తిరుపతి మాట్లాడుతూ.. సేవా



కార్యక్రమాల్లో ఉపాధ్యాయ బృందం ఎల్లప్పుడూ ముందుంటుందని, ఈ విరాళం ప్రకటించడం ద్వారా జిల్లాకే ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మీనాజీపేట కాంప్లెక్స్ హెచ్ఎం సతీష్ ప్రకాష్, మహాముత్తారం కాంప్లెక్స్ హెచ్ఎం సురేందర్, ములుగుపెల్లి కాంప్లెక్స్ హెచ్ఎం సాంబశివరావు, డీటీఎఫ్ కార్యదర్శి చెర్రీ ప్రభాకర్, తెలంగాణ పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిమల్లు పాల్గొన్నారు. అలాగే పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు రవి నాయక్, అజ్మీరా రవీందర్, డిటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ రాంసింగ్, విజయ్ కుమార్, తపస్ అధ్యక్షులు విజయ్ కుమార్, ఎస్టీయూ వెంగళ శ్యామ్, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు దేవుసింగ్, సంతోష్ బాబు, గీతారాణి, పాషా, వెంకటేష్, శ్రీనివాస్, రాజశేఖర్ రావు, రత్నకుమారి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రోజా, బాలాజీ, ఐఆర్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదినం సందర్భంగా రక్తదానం

**కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు కడారి విక్రమ్ తన ఉదారతను చాటుకున్నారు. హన్మకొండలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధ పడుతూ, రక్తం అత్యవసరమైన ఒక మహిళకు విక్రమ్ స్వయంగా రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా కడారి విక్రమ్ మాట్లాడుతూ.. నిస్వార్థ సేవకు మారుపేరుగా నిలిచే శ్రీను బాబు పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందన్నారు. గత 40 ఏళ్లుగా దుద్దిళ్ళ కుటుంబం మంథని నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తోందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో వారి పాత్ర అనన్యసామాన్యమని కొనియాడారు. శ్రీను బాబు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజా సేవలో నిరంతరం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన పుట్టినరోజు వేడుక అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో దుద్దిల్ల శీను బాబు జన్మదిన వేడుకలు

**మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మహాముత్తారం మండల సర్పంచులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు పుట్టినరోజు సందర్భంగా ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ ల ఫోరం మండలాధ్యక్షుడు కొండ గొర్ల బాపు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సర్పంచులు కేక్ కటింగ్ చేసి, దుద్దిల్ల శీను బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అందరూ ఆయనకు భవిష్యత్ జీవితంలో మరింత గొప్ప విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు గోస్కుల సత్యం, ఫోరం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సమ్మయ్య, కార్యదర్శి రాజు నాయక్, సర్పంచులు అట్టెం రమేష్, కొడిపరాజు, పులిసె సుమలత, సగులం సుగుణ, భూక్యా తిరుతమ్మ, చీపురు రాజు, ఎన్నం సునీత, భూఖ్య భాస్కర్ నాయక్, సగులం నరసింహా, చీపురు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సభ్యులు పంచాయతీరాజ్ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**మహాముత్తారం ఎంపీఓ ప్రకాష్ రెడ్డి**



**మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** మహాముత్తారం మండల కేంద్రంలో మంగళవారం మండల పరిధిలోని మొదటి విడత 12 గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల పంచాయతీ అధికారి ప్రకాష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్య స్థాపనలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన సభ్యులందరూ పంచాయతీరాజ్ చట్టంలోని అంశాలను, తమకు ఉన్న అధికారాలు మరియు బాధ్యతలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. 24 నుండి 28వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు, పారిశుధ్య నిర్వహణ, నిధుల వినియోగం మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ఈ ఐదు రోజుల్లో అవగాహన కల్పించనున్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్లుగా పంచాయతీ కార్యదర్శులు వేణు, దేవేందర్, నరేష్ మరియు శరత్ వ్యవహరిస్తూ వార్డు సభ్యులకు చట్టంపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**చిట్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలో ఓ శుభకార్యానికి ఫోటోలు తీసేందుకు వెళ్లిన తిరుమల గిరి కి చెందిన ఫోటోగ్రాఫర్ మధు పై మద్యం మత్తులో దాడి చేసి, కెమెరాలను ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని చిట్యాల మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు దేవనబోయిన సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికీ హాని చేయకుండా తన వృత్తిలో నైపుణ్యతను చాటుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఫోటోగ్రాఫర్లపై దాడి చేయడం అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పా సుఖేందర్ రెడ్డి, ఆవుల ఆనంద్, చొప్పరి లింగస్వామి సిలువేరు కృష్ణ, నూనె యాదిగిరి, చిర్రబోయిన రవి, గంజి వేణు,గుండాల లింగస్వామి,ఎద్దు శేఖర్,జటంగి శేఖర్ అవిశెట్టి మల్లేష్,మూడుదుడ్ల శ్రీకాంత్, శ్రీధర్, బేక్కంటి సతీష్, మునగాల శ్రీకాంత్,శ్రీరామోజు నరేష్, చిర్రబోయిన రమేష్,పంగరేక్క ప్రణయ్లు తదితరులు ఉన్నారు.

# ఏటూరునాగారం వార్త

## అర్హులైన అందరికీ ఉపాధి హామీ పని కల్పించాలి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో అర్హులైన కూలీలందరికీ పని కల్పించాలని ఎంపీడీవో మూడ్ రాజు అన్నారు. మంగళవారం ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో కార్యాలయంలో ఏపీఓ మాలోత్ రాజు అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి కూలీలకు పని కల్పించడమే కాకుండా తగిన రేటు కూడా వచ్చే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు. అలాగే స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా వచ్చే మరుగుదొడ్ల నిర్మాణం, నర్సరీల పెంపుదల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉపాధి ద్వారా వచ్చే లబ్ధి, యుక్త ధార ప్లానింగ్, తదితర అంశాలపై సమీక్ష చేసి ఫీల్డ్ అసిస్టెంట్లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఏపీవో తో పాటు ఈసీ సురేష్ , ఫీల్డ్ అసిస్టెంట్లు, భాస్కర్, రామాచారి, ఏలూరీ విక్రం, నాగరాజు, సునీత, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణం పనులు పరిశీలించిన ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 24**



ఏటూరునాగారం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణ పనులను మంగళవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ఐఏఎస్ పరిశీలించారు. నిర్మాణ స్థలాన్ని సందర్శించిన ఆమె, జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనం నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.పనులను త్వరితగతిన పూర్తి చేసి జర్నలిస్టులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఈ ఈ వీరభద్రం ఏఈ.ప్రసాద్.సురేష్. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ కార్యదర్శి ఆలువాల శ్రీనివాస్. పాత్రికేయుల నూక ప్రభాకర్.చింతల పల్లి వెంకటేశ్వర్లు ఠాగూర్. టీయూడబ్ల్యూజే.ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు గంపల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలపై ప్రజాప్రతినిధులతో భేటీ

**ధర్మసాగర్ ఫిబ్రవరి 24( ప్రభాతవార్త )**

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ పిలుపుమేరకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఉద్యోగుల రెగ్యులరైజేషన్, పెండింగ్ జీతాలు, ఆరోగ్య భద్రత, మహిళా సిబ్బందికి 180 రోజుల చెల్లింపు ప్రసూతి సెలవులు వంటి అంశాలను ఎమ్మెల్యే, మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కరోనా సమయంలో ఎన్ హెచ్ ఎం సిబ్బంది అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ, తమ పరిధిలోని రెండు సబ్ సెంటర్లకు మరమ్మత్తులు చేసి మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పుట్ట మహేందర్ రావు, ఆయుష్ ఫార్మసిస్ట్ శ్రీకాంత్, ఏఎన్ఎంలు సుజాత, ప్రశాంతి, అరుణ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.






## గ్రామీణ విద్యార్థులకు వంశీ రెడ్డి ఫౌండేషన్ తోడ్పాటు

**రూ.50 వేల పుస్తకాల పంపిణీ**

**ధర్మసాగర్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త )**

:వంశీ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్ బాలికలు, నారాయణగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పోటీ పరీక్షల పుస్తకాలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల సంసిద్ధత శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫౌండేషన్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఉన్నత విద్య మరియు ఉపాధి అవకాశాల కోసం అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తామని తెలిపారు. గ్రామీణ విద్యార్థులు సృజనాత్మకతతో ముందుకు సాగాలని, కృత్రిమ మేధ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను నేర్చుకుని ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్



మాట్లాడుతూ,సమాజానికి తిరిగి చెల్లించు అనే తాత్వికతకు వంశీ రెడ్డి ఫౌండేషన్ ఆదర్శమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలు అందిస్తున్న సంస్థను స్థాపించడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.రూ.50 వేల విలువైన పుస్తకాలు, పరీక్షా సామగ్రిని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రామ్ ధన్, ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరిస్తేనే ప్రాణ భద్రత



**శాయంపేట, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త):**

రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ధరించడం కీలకమని పరకాల ఏసీపీ సతీష్ బాబు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని మాందారిపేట క్రాస్ వద్ద నిర్వహించిన“అరైవ్ అండ్ అలైవ్” అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాల సమయంలో తల భాగానికి కలిగే తీవ్ర గాయాలను హెల్మెట్ గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. అనేక ప్రమాదాల్లో తలకు గాయాలు కావడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాణిత నాణ్యత కలిగిన హెల్మెట్‌ను ఉపయోగించడం ద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రయాణం చిన్నదైనా, పెద్దదైనా హెల్మెట్ లేకుండా వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాయంపేట ఎస్సై పరమేశ్వర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత పోరాటాలే ఏకైక మార్గం

**యంసిపిఐ ( యు) ఐక్యత యూనిటి జాతీయ కన్వెన్షన్ పిలుపు.**
**ఎంసిపిఐ (యు ) జాతీయ ప్రధాన కార్యదర్శి గా కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ ఏకగ్రీవ ఎన్నిక**

**ఫిబ్రవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**




వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ ఫలితాలు నేడున్న దేశ పరిస్థితుల్లో ఏ మాత్రం ప్రోత్సాహ కరంగా లేవని. స్వంత బలం తో పార్లమెంటు రంగంలో కానీ పారలమెంటేతర రంగం లో కానీ కమ్యూనిస్టు నిలబడలేని పరిస్థితులు ఆత్మావలోకనం చేసుకోవాలి అని, యంసిపిఐ(యు) 2018 నుంచి వివిధ భిన్నాభిప్రాయాలు కలిగి రెండు కేంద్ర కమిటీ లు గా పని చేసిన విధానాన్ని గత సంవత్సరం నుంచి చర్చలు ద్వారా 2026 ఫిబ్రవరి 23 ,24 తేదీలలో ఐక్యం కావడానికి జాతీయ యూనిట్ కన్వెన్షన్ కామ్రేడ్స్ కిరణ్ జిత్ సింగ్ షేఖాన్, మర్రెడ్డి వెంకటరెడ్డి,గాదగోని రవి, ప్రేమ్ సింగ్ భంగ్ ల అధ్యక్షతన షహీద్ భగత్ సింగ్ నగర్ జోద్ పూర్, రాజస్తాన్ లో విజయవంతంగా



జరిగింది.దేశ వ్యాప్తంగా తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్ , బీహార్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్తాన్, చండీగఢ్, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన 220 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కన్వెన్షన్ రెండు కేంద్ర కమిటీ లను ఒకే కేంద్ర కమిటీ గా ఎంపిక చేయడం జరిగింది.ఏకగ్రీవంగా ఎన్నికైన కేంద్ర కమిటీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గా కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకుది.

## రోడ్డు భద్రత ప్రమాదాల పై అవగాహనా

**దామెర ఫిబ్రవరి 24(ప్రభాత వార్త**



)రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగారోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు వాహనదారులలో రవాణా నియమాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ।శిలీ ఉత్తర్వుల మేరకు వారం రోజుల కార్యక్రమం లో భాగంగా పోలీసులు దామెర మండల కేంద్రంలో (హెల్మెట్ ప్రాముఖ్యత) పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దామెర ఎస్.ఐ. కొంక అశోక్ హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత గురించి దరించకపోతే కలిగే నష్టాల గురించి తెలిపి వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని లేనిచో మోటార్ వాహనాల చట్టం ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రజలందరూ అరైవ్ అలైవ్ 2026 కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ పై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు.

# పుట్టిన గడ్డ అభివృద్ధికి ఎన్ఆర్ఐల భారీ విరాళం

**అమెరికా పర్యటనలో ఆనాడు ఎన్ఆర్ఐ లను కలిసిన ఎమ్మెల్యే నాయిని**
**కేఎంసీ మౌలిక సదుపాయాల కోసం రూ.10 కోట్లు ప్రకటించిన ప్రవాస భారతీయులు**
**క్యాంపు కార్యాలయంలో మీడియ ముఖంగా అభినందించిన ఎమ్మెల్యే నాయిని**

**ఫిబ్రవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

స్వదేశం పట్ల మమకారం, పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో ఎన్ఆర్ఐల బృందం ముందుకు వచ్చింది అని హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి వెల్లడించారు. నాయిని రాజేందర్ రెడ్డి గతంలో అమెరికాలో పర్యటించిన క్రమంలో అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐ లను ప్రత్యేకంగా కలసి వరంగల్ వాసులుగా నగరానికి మీవంతు సహకారం అందించాలని కోరారు. ఈ మేరకు డాక్టర్ సుజీత్ కుమార్ నేతృత్వంలోని సుమారు 200 మంది ఎన్ఆర్ఐలు కలిసి కాకతీయ మెడికల్ కాలేజ్ (కేఎంసీ) మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.10 కోట్ల విరాళం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆధునిక వైద్య పరికరాలు, అదనపు వార్డులు, రోగుల కోసం అవసరమైన సౌకర్యాలు, విద్యార్థులకు శిక్షణ వనరులు వంటి అంశాలపై ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో వేలాది మంది ప్రజలు కేఎంసీ మరియు ఎంజీఎం ఆసుపత్రులపై ఆధారపడుతున్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇవే ప్రధాన వైద్య కేంద్రాలు. ఈ విరాళం ద్వారా అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి పరికరాల ఏర్పాటు, అత్యవసర వైద్య విభాగాల బలోపేతం, శస్త్రచికిత్స సదుపాయాల విస్తరణకు దోహదం కానుంది.ఇటీవలి కాలంలో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి సదుపాయాలు, విద్యాసంస్థల అభివృద్ధి వంటి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలోనూ అదే దిశగా పురోగతి సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ,“విదేశాల్లో స్థిరపడినా స్వగ్రామ అభివృద్ధి కోసం ఇంత పెద్ద మొత్తాన్ని ప్రకటించడం గర్వకారణం. ఇది కేవలం విరాళం కాదు, వరంగల్ పశ్చిమ ప్రజల ఆరోగ్య భద్రతకు పెట్టుబడి” అని అన్నారు. ఎన్ఆర్ఐల సేవాభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. మన వరంగల్ నుంచి విద్యను అభ్యసించి విదేశాల్లో స్థిరపడిన అందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కేఎంసి ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## లారీ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**

లారీ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కనుకుల గిద్ద గ్రామానికి చెందిన తోకల ప్రభాకర్ రెడ్డి, రేణుక లు ద్విచక్ర వాహనం పై హనుమకొండకు వెళుతున్న క్రమంలో, వెనుక నుండి వస్తున్న లారీ డీ కొట్టడంతో రేణుకకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి ఎస్సై వెంటనే చేరుకొని ఆమెను స్వయంగా 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ఘనంగా శివపార్వతుల శాంతి కళ్యాణం

**పూర్ణాహుతితో పూజలు**

**నిర్వహించిన కమిటీ సభ్యులు**

**పార్వతి పరమేశ్వరుల కృపకు**

**పాత్రులైన ఆశేష భక్తజనం**



వరంగల్ బ్యూరో ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ 34 డివిజన్ శివనగర్లో పార్వతి పరమేశ్వరుల శాంతి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో శివపార్వతుల శాంతి కళ్యాణం వేద బ్రాహ్మణులు ధనుష్ శర్మ, అభిషేక్ శర్మ, ముక్కు కృష్ణ శర్మ మంత్రోత్సవాల మధ్య కన్నుల పండుగ నిర్వహించారు. స్థానిక ప్రజలు డివిజన్ నుండి భారీగా భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం స్వీకరించి పునీతులయ్యారు. కళ్యాణం అనంతరం మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన సమితి అధ్యక్షుడు వడ్నాల మల్లయ్య, కన్వీనర్ వడ్నాల సదానందం , ప్రధాన కార్యదర్శి బూదారపు భాస్కర్, కోశాధికారి పాశికంటి రవికుమార్, పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు, శామంతుల బిక్షపతి, పాశి కంటి రాజేశ్వరరావు, ఊరుగొండ సారంగపాణి తౌటం మధు, బైరి శ్యాంసుందర్, కూచన రాజేశ్వరరావు రాపెల్లి చంద్రమోళి, చిదురాల రాజలింగం, వైట్లకుమారస్వామి, దాసి సురేందర్, పిట్ట భాస్కర్ మిట్టపల్లి కోటేశ్వర్, బత్తుల సత్యం, కోడం సుధాకర్, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ దశరథం, డాక్టర్ ఎస్ రవీందర్ మంచాల కృష్ణమూర్తి, శ్రీరామ్ రాజేష్, పగడాల సతీష్ , బత్తుల నవీన్ , బైరి వేణు,కస్తూరి శ్రీనివాస్, రాగుల శ్యాంసుందర్, పులిపాటి భాస్కర్, , ఇతర కార్యవర్గ సభ్యులు, భక్తులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## బోర్వెల్ ను అధికారికంగా ప్రారంభించిన సర్పంచి కూసం స్వరూపరమేష్

గీసుగొండ ప్రభాతవార్త .



ఈ రోజు గంగదేవిపల్లి గ్రామంలో 15వ ఫైనాన్షియల్ కమిషన్ నిధుల ద్వారా గ్రామ పంచాయతీ ఆవరణలో బోర్వెల్‌ను ఏర్పాటు చేయించి అధికారికంగా ప్రారంభించడం జరిగింది. బోర్వెల్ ప్రారంభం ద్వారా గ్రామ పంచాయతీ అవసరాలకు ఈ నీటి వనరును వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమం గ్రామానికి ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో మరిన్ని మోలిక సదుపాయాలు కల్పించే దిశగా గ్రామ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూసం స్వరూప-రమేష్, ఉపసర్పంచ్ మెడిద ప్రశాంత్, గ్రామ వార్డ్ సభ్యులు, అలాగే గ్రామ కార్యదర్శి రమ్య కుమారి పాల్గొన్నారు.

## సర్పంచుల పాలనలో గ్రామాలు రామరాజ్యంగా మారాలి

**కలెక్టర్ సత్యశారద**

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలోని గంగదేవిపల్లి పిటిసి సెంటర్లో మూడవ విడత సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరైనారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి శ్రీరాముని మాదిరి పాలనను అందించాలని అన్నారు. గ్రామాలను తమ సొంత కుటుంబాల లాగా చూసుకోవాలని తెలిపారు. గ్రామాలను అభివృద్ధి పరుస్తే సమాజంలో ఒక మంచి గుర్తింపు వస్తుందని, ప్రభుత్వ నిధులే కాకుండా ప్రజల భాగస్వామ్యంతో నిధులు సమీకరించుకొని గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలన్నారు. వరంగల్ జిల్లా లోని వర్ధన్నపేట, నల్లబెల్లి, పర్వతగిరి, నెక్కొండ మండలాలకు చెందిన 117 మంది సర్పంచ్ ఈ శిక్షణకు హాజరయ్యారు. ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రాం రెడ్డి, డిపివో కటకం కల్పన, డిల్పిఓ కుంట రాజీవ్ కుమార్, తహసీల్దార్ యం. డి రియాజుద్దిన్, ఎంపీడీఓ ,లెక్కల అరుంధతి, ఎంపీఓ లు పాక శ్రీనివాస్, అంబటి సునీల్ , కుమార్రాజు, కుచన ప్రకాష్ ,జిల్లా ట్రయినింగ్ మేనేజర్ క్నూస రాజమోలి , ఆర్ఐ సాంబయ్య, పంచాయితీ కార్యదర్శి రమ్య కుమారి, జిపివో రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**పాల్గొన్న తెలంగాణ జన సమితి నాయకులు ఎలిశాల రాజేష్**

వర్ధన్నపేట/ఫిబ్రవరి 24 ప్రభాత వార్త



మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని తెలంగాణ జన సమితి వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఎలిశాల రాజేష్ తెలిపారు. మంగళవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదంతో అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు. ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఆసిఫ్, చోటే, ఫయాజ్ లతో పాటు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ కార్యాలయంకు హాజరైన నగర కమీషనర్

వరంగల్ సిటి ఫిబ్రవరి24 ప్రభాతవార్త

చెరబండరాజు కాలనీ లోని దళితుల ఇండ్లను కూల్చబోమని కనీస సౌకర్యాలు కల్పిస్తామని వరంగల్ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కార్యాలయంకు వరంగల్ మహానగర పాలక కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ హాజరై నగరంలోని భద్రకాళి అమ్మ వారి దేవాలయం పక్కన ఉన్న చెరబండరాజు నగర్ దళిత కుటుంబాలకు,వారి ఇండ్లను ఎలాంటి నష్టం జరగనీయబోమని,కనీస సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేసినట్టు సమాచారం. సోమవారం నాడు వరంగల్ కు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వచ్చిన విషయం విదితమే. నగరంలోని 11వ డివిజన్ చెరబండరాజు నగర్ దళిత కుటుంబాలు చైర్మన్ కు మమ్మల్ని దేవాదాయ శాఖ అధికారులు, పూజారులు, నగర కార్పొరేషన్ అధికారులు మాడ వీధుల పేరుతో మా కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తూన్నారని,త్రాగునీరు,కరెంటు తదితర సౌకర్యాలు కల్పించడం లేదని వాపోయారు. స్పందించిన చైర్మన్ చెరబండరాజు నగర్ సందర్శించడం జరిగింది. దళిత కుటుంబాల దగ్గరకు రావాలని నగర కమీషనర్ కు ఫోన్ ద్వారా కోరగా,అందుబాటులో లేని కారణంగా రాలేకపోవడంతో వెంటనే హైదరాబాదు రావాలని చైర్మన్ కమీషనర్ ను కోరారు. స్పందించిన కమీషనర్ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ కార్యాలయంకు మంగళవారం హాజరై దళిత కుటుంబాలను మా నుండి ఇబ్బందులకు గురిచేయమని,వారికి కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ సభ్యులు,దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## పసిగుడ్డును తొక్కి చంపిన రాక్షసులను వెంటనే ఉరితీయాలి

**ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమ్మిండ్ల క్లైమెంట్**

గీసుగొండ ప్రభాతవార్త .



రెండు నెలల పసి గుడ్డును తొక్కి చంపిన నరరూప రాక్షసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమేట్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బీసీ రజక కుటుంబం స్వామివారి దర్శనార్థం "టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారని " గ్రామ సర్పంచ్ తో పాటు కొంతమంది అగ్రకుల నాయకులు రజకులను కులం పేరుతో దూషిస్తూ విచక్షణా రహితంగా దాడి చేసి సభ్య సమాజం తలదించుకునే లా రెండు నెలల పసిపాప అని చూడకుండా కాళ్లతో తొక్కి చంపారని అన్నారు. ఇంతటి దారుణానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు . మూడు నెలల క్రితం కోదాడలో ఖీకర్ల రాజేష్ ఖీఅనే మాదిగ యువకుడిని విచారణ పేరుతో లాక్ అప్ లో హత్య చేసిన రెడ్డి కులానికి చెందిన ఎస్ఐని ఇప్పటివరకు సస్పెండ్ చేయలేదు పైగా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి వారి సామాజిక వర్గానికి చెందిన ఎస్ఐని కాపాడడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. నేను కింది నుండి వచ్చాను అని చెప్పే మన ముఖ్యమంత్రి కి ఆ విషయాలు తెలియడం లేదు. దళితులు బలహీన వర్గాల పైన నిత్యం దాడులు జరుగుతున్నాయి ఈ రాష్ట్రంలో బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు రక్షణ లేకుండా పోయింది ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి నిందితులపై కేసు నమోదు చేయించి వారిని కఠినంగా శిక్షి ంచాలని ఆయన కోరారు.

## జాతీయ రహదారిపై అక్రమ నిర్మాణం

**రోడ్డుపైనే ధర్జాగా నిర్మిస్తున్న భూ కబ్జాదారులు**

**చోద్యం చూస్తున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు**

వరంగల్ క్రైం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ప్రధాన రహదారులను ఆక్రమించి ఎన్ని నిర్మాణాలు చేస్తున్నా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు చోద్యం చూడడం ఆనవాయితీగా మారింది. అధికార పార్టీ ప్రతినిధులకు చేతివాటానికి అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరించడం అలవాటుగా మార్చుకున్నారు. అధికారులకు ప్రజావాణిలో ఎన్ని పిర్యాదులు చేసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఉర్సుగుట్ట నుండి నాయుడు పంపు వైపు వెళ్లే ప్రధాన రహదారిపై సోషల్ వెల్ఫేర్ సమీపంలో రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారు. నిత్యం రహదారి నుండి కార్పొరేషన్, ఆర్ అండ్ భి అధికారులు ప్రయాణం చేస్తున్నారు. ఎవ్వరు అటువైపు చూడకుండా ఎవరి పని వారు చేసుకుంటూ వెళ్తున్నారు. తీరా నిర్మాణం జరిగాక అధికారులు హడాహుడి చేయడం తప్పా చేసేది ఏం ఉండదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముందస్తు పిర్యాదులకు స్పందించి మున్సిపల్ అధికారులు నిర్మాణాలు ఆపితే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సూచిస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలు ఆపకపోతే రేపటిటికల్లా రోడ్డు విస్తరణకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని హితువు పలుకుతున్నారు. ఇలా జాతీయ రహదారులపై చేస్తున్న నిర్మానాలు పిర్యాదులు చేయకపోయినా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని విచారణ జరిపి నిలిపి వేయాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.



# నేటి నుంచే ఇంటర్ పరీక్షలు

**- పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల నిర్వహణకు పరీక్షకేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత అధికారులకు సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధితశాఖల అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డిసిపి రాజమహేంద్రనాయక్‌లతో కలిసి మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదినుంచి వచ్చేనెల (మార్చి)16వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం



8605మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో4211ప్రథమ సంవత్సరం, 4394 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని. ఇందుకు జిల్లాలో 16పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేంద్రాలలో క్లాక్‌రూమ్ సౌకర్యం ఉండాలని, ఎట్టి పరిస్థితిలో మొబైల్ ఫోన్‌లను లోపలికి తీసుకుపోకుండా పక్కాగా నిఘా పెట్టాలన్నారు. విద్యార్థులు నిర్ధేశించిన సమయంలోపు పరీక్షకేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే విద్యార్థులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కంట్రోల్ రూమ్ నెం.9550371371కి ఫోన్ చేయవచ్చున్నారు. 9గంటల నుండి 12గంటల వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోనే ఉండాలన్నారు. ప్రశ్నపత్రాలను పరీక్షకేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలవద్ద నిబంధనల మేరకు 144 సెక్షన్ ఏర్పాటుతోపాటు ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు తీసుకొని వెళ్లె సమయంలో బందొబస్తు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్‌రెడ్డి , తహసీల్దార్‌లు, విద్యాశాఖ, మెడికల్, ఆర్టీసీ సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "ఆరోగ్య జనగామ"..!

**- నూతన కార్యక్రమానికి కలెక్టర్ శ్రీకారం..!!**

**- 30ఏళ్లు పైబడిన ప్రతీ ఒక్కరికి స్క్రీనింగ్**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

ఆరోగ్య జనగామ కార్యక్రమాన్ని ఆదర్శ ప్రజారోగ్య కార్యక్రమంగా తీర్చిదిద్ది జనగామ జిల్లాను మధుమేహం, అధిక రక్తపోటు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కట్టుబడి ఉండాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కోరారు. మంగళవారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో డిఎంహెచ్ఓతో కలిసి కలెక్టర్ ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు, స్థానిక సంస్థల సమన్వయంతో జిల్లాలో ప్రజల ఆరోగ్య స్థాయిని మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి ఎంపీడీఓలు, సర్పంచ్‌ల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. 30సంవత్సరాల పైబడి ఉన్న ప్రతీ



ఒక్కరిని హైపర్ టెన్షన్, దయాబెటీస్ స్క్రినింగ్ చేయాలనీ కలెక్టర్ తెలిపారు. ముందుగా ప్రతీగ్రామం వారీగా రోజుకి వంద మంది చొప్పున స్క్రినింగ్ చేయాలనీ, ఆతరువాత మార్చ్ 2నుండి ఏప్రిల్ 30వరకు ఈ కార్యక్రమం ద్వారా ప్రెగ్నెంట్, యూత్ యుక్త వయస్సు ఉన్న వారికి స్క్రినింగ్ పూర్తి చేసి వారికి హెల్త్ కార్డులను అందించాలన్నారు. అంతే కాకుండ వారు ఎప్పటికి మధుమేహం, అధిక రక్తపోటు బారిన పడకుండా తీసుకోవలిసిన ఆహారం అలవాట్లను, యోగలాంటి సాధనల మీద అవగాహన కల్పించాలన్నారు. ఈ ఒరియంటేషన్ సమావేశానికి డీఆర్‌డీఓ వసంత, జిల్లా పంచాయతీ అధికారి నవీన్, జిల్లాలోని వైద్య అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, పీహెచ్‌సీ సూపర్వైజర్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు.



## జనగామ



## క్షేత్రస్థాయి పర్యటనలో కేంద్రబృందం సభ్యులు



జనగామ రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

గ్రామీణ శ్రేయస్సు, స్థితిస్థాపకత కార్యక్రమంలో భాగంగా కేంద్రబృందం సభ్యులు సునయ్ కీమ్ (ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్) అపర్ణ, హర్షద్, ఆనంద్, అంకిత్ మంగళవారం వివిధ అంశాల వారీగా జిల్లాలోని పలు క్షేత్రస్థాయి పర్యటనలు చేశారు. ఇందులో భాగంగా ఎల్లంల ఇక్కత్ చేనేత కళాకారులను, పెంబర్తి హస్త కళాకారులను కలిసి ఆయా వృత్తిలో వారి జీవనోపాధి గురించి, ప్రభుత్వ సహకారాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేట్, కో ఆపరేటివ్ బ్యాంక్, నాబార్డ్ ప్రతినిధులతో సమావేశమై వివిధ వర్గాల ప్రజలకి ఇస్తున్న రుణ సదుపాయల గురించి, అలాగే పశువుల పెంపకం యూనిట్, విజయ డైరీలో పాలసేకరణ ప్రక్రియ, శీతలీకరణ, పాల ప్యాకెట్ ఫిల్లింగ్ విధానం, అమ్మకం తదితర అంశాలను కేంద్రబృందం మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి వివిధ వర్గాల నుండి మార్కెటింగ్, ఉత్పత్తి, రుణసదుపాయాలు, కొత్త యూనిట్ స్థాపనకి దోహదపడే అంశాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో లైజనింగ్ అధికారి, డీఎస్‌డీఓ విక్రమ్, ఎల్‌డీఎం మూర్తి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శివ కృష్ణ, డీవీహెచ్‌ఓ మురళిధర్‌రావు, విజయ డైరీ డీడీ గోపాల్ మహాజన్, ఏపీడీ నూరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

జనగామ భక్తబృందం ఆధ్వర్యంలో మంగళవారం జనగామ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి 11 దేవాలయాలలో 11మంగళవారాలచొప్పున 11సార్లు మొత్తం 11116సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసి నేడు జనగామ పట్టణంలోని వెంకన్న కుంటలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఉద్యాపన కార్యక్రమంను కార్యక్రమం నిర్వాహకులు పజ్జూరి శారద లక్ష్మీనరసయ్య, మాదారపు కల్పన సత్యనారాయణ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 250మంది భక్తులు హాజరై సామూహిక హనుమాన్ చాలీసా భక్తి ప్రపత్తులతో పారాయణం చేశారు. తదనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం పట్టణంలోని మహిళలంతా ధార్మిక కార్యక్రమాలలో సత్సంగాలలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రిస్టెన్ భూములపై ఆరోపణలు సరికాదు

**- తాము కోర్టు నిబంధనలమేరకే నడుచుకుంటున్నాం**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రిస్టన్ భూముల విషయంలో తాము కోర్టు నిబంధనల మేరకే నడుచుకుంటున్నామని, కావాలని కొందరు రాద్దాంతంచేస్తు తమపై వ్యక్తిగతంగా ఆరోపణలు చేస్తున్నారని ప్రెస్టన్‌భూముల కొనుగోలుదారుడు, సాన్‌మారియా డైరెక్టర్ తుమ్మ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జనగామలోని వైఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విలేకరల సమావేశంలో పలువురు కొనుగోలుదారులతో కలిసి ఆయన మాట్లాడారు. తాను ప్రిస్టన్ భూములను ఆక్రమిస్తున్నానని గత మూడురోజుల క్రితం ఆరోపణలు చేశారన్నారు. 1903లో రూథర్ఫడ్, ఉండ్రుపుర 61.31ఎకరాలు కొనుగోలు చేశారని, 1912లో ఉండ్రుపుర మరణించారదన్నారు. 1972లో అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఫెమో యాక్ట్ తీసుకురాగా 1972లోనే పిఎబిసి కంపెనీగా ఏర్పడి కోర్టుకు వెళ్లిందన్నారు. 1973లో ప్రిస్టన్ భూములను పిఎబిసికి ట్రాన్స్‌ఫర్ చేశారన్నారు. 1973-74లో టెనెంట్ యాక్ట్ ద్వారా రావలె మోచయ్య, పసుల పోషయ్య, చెంచయ్యలు రెవెన్యూశాఖలో ఫిర్యాదు చేయగా వారికి అనుకూలంగా రాకపోవడంతో



సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. వారికి 22.23 ఎకరాల భూమి చెందుతుందని చెప్పగా నాలుగు ఎకరాలు బస్టాండ్‌కు ఇచ్చారని, సొసైటీకి ఆరుఎకరాలు కేటాయించగా 27.29ఎకరాల భూమి పిఎబిసికి ఉందన్నారు. దీనిపై జయరాజ్ అనే అతడు కోర్టుకు వెళ్లారని, కోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇవ్వలేదని తెలిపారు. 2012లో తానుఈ భూమిని పిఎబిసి నుండి కొనుగోలుచేసి పలువురికి విక్రయించడం జరిగిందన్నారు. ఈ విషయంలో 2017లో స్టే తీసుకొచ్చారని, ఎబిఎస్ ఎంఎస్ కూడా కోర్టుకు వెళ్లిందన్నారు. కాగా, వాదనలు విన్న తరువాత కోర్టు ప్రిస్టన్ భూములు పిఎబిసికి చెందుతాయని తెలపడం జరిగిందన్నారు. కోర్టు ఇచ్చిన పేజీ నెంబర్ 27,37లో ఆరోపణలదారులు చుసుకోవచ్చునన్నారు. తాను కొనుగోలు చేసిన భూమిని పలువరికి విక్రయించడం జరిగిందని, కోర్టు తీర్పునేపథ్యంలో ఆ భూమిలోకి తాము వెల్లగా కొందరు రాద్దాంతం చేస్తున్నారన్నారు. వారంతా తమవద్ద డబ్బులు తీసుకున్నారని, ప్రిస్టన్ కరస్పాండెంట్ ప్రవీన్‌కుమార్ అనేవ్యక్తి తమ వద్ద డబ్బులు తీసుకొని సొంత ఇళ్లు కొనుగోలు చేశాడన్నారు. ఒక్క రూపాయి కూడా సంస్థ కోసం వినియోగించలేదని ఆరోపించారు. ఇదేవిధంగా జేమ్స్, కందులజాన్, రాళ కుమార్ వంటి కొందరు ప్రిస్టన్ భూముల విషయంలో కేసులువేసి విఫలం అయ్యారన్నారు. వీరివద్ద సరియైన ఆధారాలు సైతం లేవన్నారు. కోర్టు తనకు అనుకూలంగా తీర్పుఇచ్చినందున తమవద్ద కొనుగోలు చేసిన వారు సొసైటీగా ఏర్పడి ఇళ్ల నిర్మాణం చేసుకోనున్నారని తెలిపారు. బక్క లక్ష్మణ్ మాట్లాడుతూ కొందరు కావాలని రాద్దాంతం చేస్తున్నారని, గోడ కూలగొట్టారని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాము ఇక్కడ పండ్లవ్యాపారం చేయడంకోసమే కూలగొట్టామని, ప్రిస్టన్ భూములను అమ్ముకొని బ్రతకడం లేదన్నారు. సమావేశంలో భూ కొనుగోలుదారులు జీడికండి రత్నాకర్, రాములు, సంజీవరెడ్డి, మాటూరి రాజసుధీర్, రామయ్య పానుగంటి డేవిడ్, బత్తిని బిక్షపతి పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్యేలపై దాడిచేయడంపై నిరసన

**నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలపైన,తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుని అక్రమంగా అరెస్టు చెయ్యడాన్ని, నిర్మల్‌లో కారులో ప్రయాణిస్తున్న ఒక హిందూ కుటుంబంపై దాడి చెయ్యడాన్ని నిరసిస్తూ నర్సంపేట చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఒకవైపు ఏకంగా ఎమ్మెల్యేలపైనే దాడులు జరుగుతుంటే, మరోవైపు సామాన్యులపై నిత్యం దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ముఖ్యంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని ఈ విధంగా నిర్బంధించడం అనేది ప్రజాస్వామ్య విలువలకు



విరుద్ధం రాష్ట్రంలో కనీసం పూర్తిస్థాయి హోంమంత్రిని సైతం నియమించకుండా శాంతిభద్రతను పూర్తిగా గాలికి వదిలేసి, సామాన్యుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా ఏమాత్రం పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వ మొండి వైఖరి అవలంభిస్తుందన్నాడు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జూలూరు మనీష్ గౌడ్, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులుగడ్డం ఆంజనేయులు, అబోతు రాజు,బాల్నే జగన్, కుంభం కోమల్ రెడ్డి, జుర్రు రాజు, కట్కూరి దామోదర్,పొదిల్లా రామచందర్ దుగ్యాల సమ్మయ్య,ఠార్క్ శివాంజన్ సింగ్,పంజాల శ్రీరామ్, ముత్యల శ్రీనివాస్,, జరుపుల వీరన్న,వసంత కుమారి చేను నరేష్, అచ్చ దయాకర్, సామల ప్రవీణ్, కీసరి సాంబారాజు, వసంత,గంధం రాజు, ఊరటి శ్రీకాంత్,అన్వేష్, తప్పేట్ల సతీష్,ఆరెపల్లి నర్సయ్య నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న వివిధ పదాధికారులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి సాగుపై శిక్షణా కార్యక్రమం

**దుగ్గొండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మమునూరు ఆధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం సహాయంతో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా అధిక సాంద్రత పత్తి సాగు పైన వెంకటాపూర్ గ్రామంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డా. సౌమ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి పంటను సాగు చేయడం వలన కూలీల ఖర్చు మరియు పంట కాలం తగ్గుతుందని, ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు, యాంత్రీకరణ సాధ్యం అవుతుందని, కావున రైతులు ఈ పద్ధతిలో ప్రత్తి సాగు చేయాలని సూచించారు. తర్వాత ప్రస్తుత దశలో ప్రత్తి పంటలో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతులు




గురించి, అలాగే ఈ పద్దతిలో పంట కాలం తక్కువగా ఉంటుందని కాబట్టి రైతులు ప్రత్తి పంటను తీసి వేసి ఇతర పంటను వేసుకోవడం వలన ఇతర ఆదాయం పొందవచ్చునని దీని వలన రైతు ఆదాయం పెరుగుతుందని, వంట మార్పిడి కూడా అవుతుందని, ఎకరానికి మొక్కలు సంఖ్య పెరుగుతుందని తెలిపారు. తర్వాత సస్య రక్షణ విభాగం డా. రాజు శాస్త్రవేత్త గులాబీ రంగు పురుగు నివారించే పద్ధతులు, లింగాకర్షక బుట్టల పాత్ర, అధిక సాంద్రతలో సాగు చేయడం వలన గులాబీ పురుగు ఉద్ధృతి నుండి పంటను కాపాడుకోవచ్చని సూచించారు. తర్వాత మండల వ్యవసాయ అధికారి శ్యామ్ మాట్లాడుతూ రైతులకు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు ప్రయోజనాలు, ప్రభుత్వ పథకాల సద్వినియోగం, రైతు నమోదు ప్రక్రియలు మరియు పర్యావరణహితంగా ఎరువుల సమర్థ వినియోగంపై వివరించారు. శాస్త్రవేత్తల బృందం రైతులు అడిగన ప్రశ్నలకు శాస్త్రీయ సలహాలను, సమాధానాలు అందించారు. రైతులు ఊరట రవి, ప్రతాపరెడ్డి, వీరస్వామి మాట్లాడుతూ ఈ పద్ధతిలో ప్రత్తి సాగు చేయడం వలన అధికంగా దిగుబడి వచ్చింది అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, రాశి విత్తన సంస్థ సేల్స్ ఆఫీసర్ రాము, మధు,కేవీకే యంగ్ ప్రొఫెషనల్ హర్ష రెడ్డి, సాయి చంద్, ఇతర రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**నెక్కొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని మూడుతండా గ్రామ సర్పంచ్ బోడ బాలు నాయక్, ఉప సర్పంచ్ కేలోత్ మమత నరేష్ వార్డ్ మెంబర్లు బోడ మంగమ్మ రవి, బోడ వీరన్న, బోడ పవన్, మూడు రమేష్ 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లవుడియా తిరుమల్, మాదటి శ్రీనివాస్,



నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్, కొనిజేటి బిక్షపతి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎండి అన్వర్, చల్ల పాపిరెడ్డి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామవరపు శిరీష, రాము, బంజరపల్లి వ్యాఖ్యానాయక్, తండా సర్పంచులు రమేష్‌నాయక్, బుక్కే బాజు, మెట్టునాయక్, చల్లా రగొత్తం రెడ్డి, చల్ల కిషన్ రెడ్డి, గరికపాటి క్రిష్ణరావు, విజయ్, వార్డ్ సభ్యులు రావుల మధుకర్ రెడ్డి, ఎండి అమీర్, యాట వినిత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కులపై అవగాహన సదస్సు

**దుగ్గొండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సుపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది



సునిత మాట్లాడుతూ హక్కుల చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. పలుహక్కు లపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలతమల్లేషం, న్యాయవాదులు రహీమొద్దీన్, యాదలక్ష్మి పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఆశల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



**నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

ఆశా కార్యకర్తలకు పెండింగ్ లో ఉన్న పారితోష్కాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (బీఆర్‌టియు అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరిండెంట్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ ఇచ్చే కొద్దిపాటి పారితోషకాలకు కూడా సమయానికి రాకపోవడం వల్ల ఆశా కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోంచి వస్తే ఒకటవ తారీఖునే వేతనాలు ఇస్తామని చెప్పిన రేవంత్ ప్రభుత్వం ఆచరణలో అలా లేదని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఆశలకు రావాల్సిన లెప్రసి, పల్స్ పోలియో డబ్బులు కూడా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. జిల్లాలో ఆశా కార్యకర్తలపై రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని కొద్దిమంది అధికారులు రాజకీయ ఒత్తిడి లకు గురై ఆశాలను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఏ ఒక్క ఆశ అధైర్య పడకుండా ఉండాలని ఆశలందరికి యూనియన్ అండగా ఉంటుందని ఒత్తిడిలకు గురై అధికారులు ఆశాల పైన ఏమైనా చర్యలు తీసుకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల, జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, నాయకులు రూపావతి పాల్గొన్నారు.

## రైతులకు క్యాన్సర్ వ్యాదిపై అవగాహన



**నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

రైతు వేదిక గురిజాల నర్సంపేట మండలంలో రైతులకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కార్యక్రమం సర్పంచ్ చందర్‌రావు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ పాల్గోని రైతులు రసాయనిక వినియోగంను తగించాలని, రైతు కుటుంబం వరకు అవసరాల మేరకు అయిన కొంత భూమి కేటాయించి సేంద్రీయ వ్యవసాయం చేయలన్నారు. గురిజాల గ్రామంలో క్యాన్సర్ భరిన పడి గాథ సంవత్సరం కాలంలో 19 మంది మరణించారన్నారు. వైద్యాధికారిణి చెన్నారావుపేట సరోజ మాట్లాడుతూ ప్రతి వారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఎవ్వరికి బాడీలో ఎక్కడ. గడ్డలు ఉన్నట్టు అనిపించినా తమ వద్ద పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ఈప్రోగ్రామ్‌లో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏటీఎంఎ విజయ నిర్మల, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, సంధ్య, గుంటూరుపల్లి గ్రామ సర్పంచ్ బానోతు కవిత, ఉపసర్పంచులు, వైద్య శాఖ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేర్చడంలో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకము

**భూపాలపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం కు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను ప్రజలకు సమర్థవంతంగా చేర్చడంలో గెజిటెడ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిబద్ధత,



పారదర్శకత, బాధ్యతతో పనిచేస్తూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని తెలిపారు. ఉద్యోగుల డైరీ మరియు క్యాలెండర్ ప్రతి అధికారి పనితీరుకు మార్గదర్శకంగా ఉపయోగపడాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు విజయలక్ష్మి ,ఆ.ర్టి.ఓ సంధాని , డిపిఆర్ఓ శ్రీనివాస్ , హార్టికల్చర్ అధికారి సునీల్, పంచాయత్ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఘనంగా అంబాల చంద్రమోళి మాదిగ జన్మదిన వేడుకలు

**టేకుమట్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**



టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ అంబాల చంద్రమోళి మాదిగ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా టేకుమట్ల మండల సర్పంచి మాట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి అనంతరం టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ. టేకుమట్ల మండలంలో అంకుషాపూర్ గ్రామంలో జన్మించి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మందకృష్ణ మాదిగతో ఎస్సీ వర్గీకరణ కోసం ముందంజలో ఉండి టేకుమట్ల మండలానికి వెన్న తెచ్చిన వ్యక్తిని అనే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చంద్ర మాదిగ, మాజీ ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షులు సంగీ రవి, టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి,ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ముఖ్య సలహాదారులు మచ్చసారయ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ కుందనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మాడుగుల వీరయ్య, మచ్చ పైడి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీలో భూపాలపల్లి ఏరియాకు ప్రాధాన్యత

**భూపాలపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**





తెలుగు సంయుక్త రాష్ట్రాల ( ఏపీ.టీజీ ) ఐ ఎన్ టి యు సి నూతన కమిటీ లో జయ శంకర్ భూపాలపల్లి జిల్లాకు ప్రాధాన్యత కల్పించారు. ఈ నెల 18న హైదరాబాద్ లో జరిగిన 3 వ వార్షిక మహా సభ జరిగింది. ఈ సభ లో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుండి సుమారు 3 వేల మంది వివిధ పరిశ్రమలు, విభాగాలు సింగరేణి, విద్యుత్, స్టీల్ ఐరన్, ఆర్టీసీ, రైల్వే లతో పాటు వివిధ కార్మిక విభాగాల నుండి పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా డాక్టర్ జి సంజీవరెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరైనారు. ఈ సభ లో నూతన కమిటీ నీ ఎన్నుకోవడమైనది. ఈ కమిటీ లో సింగరేణి నుండి సుమారు 10 మందికి చోటు దక్కింది. భూపాలపల్లి జిల్లా నుండి పసునూటి రాజేందర్, మహిళా విభాగం నుండి మద్ది నేని శేష రత్నం కు సంయుక్త రాష్ట్రాల కార్యదర్శులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మమ్ములను ఎన్నిక చేసిన చేసిన అల్ ఇండియా అధ్యక్షుడు సంజీవ రెడ్డి, సెక్రటరీ జనరల్ బి జానక్ ప్రసాద్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మాకు ఇంతటి భాధ్యతలు అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ముచేయమని కార్మిక సమస్యలపై పోరాటం చేస్తామని సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

## ఘనంగా భక్తాంజనేయ స్వామి దేవాలయం 15వ వార్షికోత్సవం

### దేవాలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి24, ప్రభాత వార్త:**



మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 15వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుండి గ్రామస్తులు, భక్తుల కోలాహలం మధ్య శ్రీ భక్తాంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్ మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 15వ వార్షికోత్సవాన్ని, శాశ్వత కళ్యాణ పంచలోహ విగ్రహ దాతలకు కళ్యాణం చేయించిన బ్రహ్మశ్రీ సువర్ణ శ్రీధర్ శర్మ రంగాచార్యుల బృందానికి, వార్షికోత్సవాన్ని విజయవంతం చేచేసేందుకు కృషి చేసిన దేవాలయ కమిటీ సభ్యులకు, ఆలయ అర్చకులు తుమ్మ కృష్ణమూర్తికి, అన్నదాత కొమరోజు బిక్షపతికి, హిందూ బంధువులకు, భక్తులకు, మహిళలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని దేవాలయంను సందర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.

## కొరికిశాల పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరం

### 75 మంది విద్యార్థులకు పరీక్షలు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి24, ప్రభాత వార్త:**

మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొరికిశాల గ్రామంలో గల కెజిబివి మరియు టిజియంయస్ పాఠశాలల్లో మంగళవారం డాక్టర్ నాగరాణి గారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెండు పాఠశాలలో మొత్తం 75 మంది పిల్లలకి వైద్య పరీక్షలు చేసి, ఉచిత మందులు పంపిణి చేసారు. ఇద్దరు విద్యార్థులు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలు తీసి ల్యాబ్ కు పంపరు. డాక్టర్ నాగరాణి పిల్లలకి ఆరోగ్యముపై అవగాహన కలిపిస్తు, వేడివేడి ఆహార పదార్థాలు తినాలని, కాచి చల్లార్చిన నీరు తాగాలని, చేతులను శుభ్రంగా కడుకోవాలని పిల్లలకి వివరించారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాకేష్, చైతన్య ,సూపర్వైజర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, ఆశ లావణ్య, రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## చేపలు విక్రయించే వారికి సబ్సిడీ మోటార్ సైకిల్

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

భూపాలపల్లి జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, గిరిజన, మార్కెటింగ్ సభ్యులు, మత్స్య కృషివలు ల కు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన 20252026 సంవత్సరమునకు గాను మోటార్ సైకిల్ విత్ ఐస్ బాక్స్ మంజూరు చేయుటకు జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రకటన లో కోరారు.. ఈ పథకానికి చేపలు క్రయవిక్రయాలు చేస్తూ ఉండాలని వారికి జనరల్ కేటగిరి వారికి 40 శాతం సబ్సిడీ, మహిళ కు 60 శాతం, ఎస్సీ ఎస్టీ వారికి 60 శాతం ప్రభుత్వం సహాయ సబ్సిడీ అందిస్తుందని పూర్తి వివరాలకు జిల్లా మత్స్య శాఖ కార్యాలయం నందు వచ్చేనెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి విజయకుమార్ తెలిపారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తులు

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చేనేత కళాకారులు జాతీయ చేనేత దినోత్సవము సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేనేత కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి ధరఖాస్తులు కోరడమైనది. ఈ అవార్డులు చేనేత కళాకారులకు మరియు చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత మరియు ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడము జరుగుతుందని, అవార్డు గ్రహీతలకు రూ.25,000/ నగదు, చేనేత శాలువ, మెమొంటో మరియు మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించడం జరుగును. దరఖాస్తు కావాల్సిన అర్హతలు చేనేత కళాకారులు 2025 నాటికి 30 సంవత్సరముల పైబడి వయస్సు కలిగి చేనేత రంగములో (10) సంవత్సరములకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండాలని,చేనేత డిజైనర్లు 2025 సంవత్సరం నాటికీ 25 సంవత్సరముల పైబడి వయస్సు కలిగి చేనేత డిజైన్స్ రంగములో (5) సంవత్సరములకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండాలని అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారము నింపి 31.03.2026 లోగా సహాయ సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ వరంగల్ కార్యాలయములో సమర్పించాలని. తదుపరి వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు. 15.05.2026 లోపు దరఖాస్తు దారుడి ఉత్పత్తిని మగ్గముపై తనిఖీ చేయడం జరుగుతుంది. దరఖాస్తు ఫారము మరియు ఇతర వివరాల కోసం సహాయ సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ వరంగల్ కార్యాలయమును సంప్రదించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు..

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**రేగొండ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**



ప్రమాదవశత్తు తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాల య్యాయి. మండల కేంద్రానికి చెందిన మచ్చిక రాజశేఖర్ వృతి రీత్యా తాటి చెట్లు ఎక్కి కల్లు అమ్మి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోయాడు. చుట్టూ పక్కల వారు గమనించి తీవ్ర గాయాల పాలైన రాజశేఖర్ ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాల పాలైన రాజశేఖర్ ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ కుల సంఘం అధ్యక్షులు తడక మల్లేష్, గౌడ కులస్తులు కోరుతున్నారు.

# మానుకోటలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త: శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను మంగళవారం మహబూబాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ బంజారా నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి డప్పుచప్పుళ్ల మధ్య భారీ ర్యాలీగా ఎడ్ల బండిపై సేవాలాల్ ఆలయానికి చేరుకున్నారు.





అనంతారంలోని ఆలయం వద్ద బోగ్‌బండారో నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సేవాలాల్ మహారాజ్‌కు నైవేద్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం అతను హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పరువు, ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారన్నారు. మున్సిపాలిటి పరిధిలోని అనంతారంలో ఉన్న సంత్‌సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని త్వరలో నిర్మిస్తామని, దీనిని గిరిజనులకు అంకితం చేస్తామన్నారు. బంజారాలందరూ ఐక్యమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్ననాయక్, గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్, జిల్లా గిరిజన శాఖ అధికారి దేశిరాం నాయక్, ఉత్సవాల ప్రత్యేక అధికారి మరియన్న, మోతిలాల్, కర్నావత్ వెంకన్న, హట్యానాయక్, నెహ్రూనాయక్, డాక్టర్ జగదీష్, హరినాయక్, బోడ లక్ష్మణ్, బోడ రమేష్, చిదిరాల జ్ఞానేశ్వర్, లకావత్ పద్మ, లక్ష్మి, భూక్య శ్రీను, వెంకన్న, భాస్కర్, హరిలాల్, సురేష్, తహశీల్దార్లు, ఎంపిడివోలు, గిరిజన నాయకులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## యాస వెంకటనారాయణ ఆశయాలను కొనసాగించాలి

బయ్యారం,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



యాస వెంకటనారాయణ ఆశయాలను కొనసాగించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం దొరన్న స్మారకభవన్‌లో పార్టీ మండల కమిటీ సభ్యులు రామచంద్రుల మురళి అధ్యక్షతన జరిగిన యాస వెంకటనారాయణ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వెంకటనారాయణ 1978లో సిపిఐ ఎం.ఎల్ పార్టీలో ప్రవేశించి తన తుది శ్వాస వరకు పార్టీకి సేవలందించారన్నారు. ఏ లక్ష్య సాధన కోసం జీవితాంతం పోరాడాడో ఆ లక్ష్య సాధన కోసం పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ల్యూ మండల అధ్యక్షులు బొల్లం సోమక్క, వల్లాల బిక్షం, ఇస్లావత్ భీమ్లా, బచ్చలి రత్న, రావుల వెంకటమ్మ, బంక సంతోష్, ఆలేటి రాము, నర్సమ్మ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభ

**-సర్పంచ్ గుగులోతు శాంతి**

బయ్యారం,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో బయ్యారం పెద్దచెరువు సాగునీరు సంబంధించిన కాలువల మరామత్తులు చేపట్టాలని, వేసవికాలంలో పంచాయతీ పరిధిలో మంచినీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ నుండి సురక్షితమైన మంచినీరు సరఫరా చేయాలని గ్రామస్థులు గ్రామ సభలో ప్రస్తావించారు. విద్యుత్ సంబంధించిన పలు సమస్యలను పంచాయతీ దృష్టికి గ్రామస్థులు తీసుకరాగా విద్యుత్‌శాఖ సిబ్బంది సురేష్ విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పలు కాలనీల్లో కొత్త విద్యుత్ స్థంభాలు పునర్నిర్మించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఏదైనా గ్రామంలో సమస్య వస్తే తమ దృష్టికి తీసుకరావాలని కోరారు. ఉపసర్పంచ్ ఏనుగుల ఉమ, వార్డు సభ్యులు జానీ, పెద్దినేని శాంత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పసిపాప మృతికి కారణమైన వారిని శిక్షించాలి

చిన్నగూడూరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలం కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చాకలి(రజక) కుటుంబంపై ఆదిపత్య రెడ్డి కుల దౌర్జన్యం ప్రదర్శించి ఐదు నెలల పసికందును కాళ్లతో తన్ని గొంతు నులిమి చంపడం అమానుషం అని చాకలి ఎస్సి సాధన సమితి జిల్లా అధ్యక్షుడు విజయ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ఘటనను కేవలం ఒక కుటుంబంపై జరిగిన దాడిగా కాకుండా మహిళల ఆత్మ గౌరవంపై, దళిత, బీసీ సమాజంపై, మానవ హక్కులపై జరిగిన దాడిగా చూడాలన్నారు. తక్షణమే నిందితులను, వారి అనుచరులను అరెస్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజలకోసం ఉద్యమిస్తూనే ఉంటాం

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఓడినా గెలిచినా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూనే ఉంటామని సిపిఐ వార్డు కౌన్సిలర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. మంగళవారం మామిళ్ల సాంబలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఏడు స్థానాల్లో పోటీ చేయగా మూడు స్థానాల్లో గెలిచి అతి స్వల్ప తేడాతో నాలుగు వార్డుల్లో ఓటమి చెందడం జరిగిందన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే చివరి నిమిషంలో సిపిఐ గొంతు కోసి రాక్షస ఆనందం పొందిన యుద్ధంలో సిపిఐ మూడు స్థానాల్లో గెలిచి తమ సత్తా నిరూపించిందన్నారు. ప్రజాక్షేత్రంలో మున్సిపాలిటీలో ప్రజల కోసం సిపిఐ కౌన్సిలర్లు సిపిఐ శ్రేణులు పోరాటం చేస్తూనే ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో సిపిఐ పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచిన ప్రజలందరికి బి.అజయ్‌సారథిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు రేషపల్లి నవీన్, నర్రా సంధ్య, శ్రావణ్, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, రవి, ఫాతిమా, యాకమ్మ, మహ్మద్, రమేష్, వీరన్న పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్ పునరావాస పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్,పిబ్రవరి24,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని ట్రాన్స్‌జెండర్స్‌కి ఆర్థిక పునరావాస పథకం కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ లకు ఆర్థిక పునరావాసం కింద రూ.75000చొప్పున మొత్తం మూడు యూనిట్లకు రూ.2,25,000/- 100శాతం సబ్సిడితో జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు. అర్హులైన ట్రాన్స్‌జెండర్లు ఈ నెల 27లోపు సంబంధిత శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పిచ్చికుక్క స్వైర విహారం

చిన్నగూడూరు,పిబ్రవరి24,ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండలకేంద్రంలో మంగళవారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. ఉదయం ఒకరిపై, సాయంత్రం చిన్నపిల్లవాడిపై దాడి చేయడంతో గాయాలపాలైయ్యాడు. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కర్ర చేతపట్టుకొని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెంటనే పిచ్చికుక్కను తరిమికొట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇంటి పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలి

**-సర్పంచ్ గుగులోతు శాంతి**

బయ్యారం,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



బయ్యారం గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఇంటి పన్నుల వసూళ్లలో వేగం పెంచేందుకు నూతన పాలకవర్గం కృషిచేస్తున్నట్లు సర్పంచ్ గుగులోతు శాంతి కిషన్‌నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా సర్పంచ్ ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది గ్రామంలో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి బకాయిలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ బకాయిదారుల వివరాల జాబితాను రూపొందించేందుకు తగిన కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. మార్చి నెలాఖరు వరకు వందశాతం పన్నులు వసూలు లక్ష్యంగా పనిచేస్తున్నట్లు బిల్ కలెక్టర్లు కుమార్, చంద్రమౌళి, ఆదిశేషులు తెలిపారు.ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ గుగులోతు శాంతి కోరారు. ఇప్పటి వరకు 60శాతం పన్నులు వసూలు అయ్యా యని మార్చి చివరి నాటికి వందశాతం వసూలు లక్ష్యసాధన దిశగా తమ సిబ్బందితో కలిసి కృషిచేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు.

## నేటి నుండి ఇంటర్మీడియెట్ పరీక్షలు

గార్ల,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:

నేటి నుండి ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి మంగళవారం తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 130మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 122మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష సెంటర్‌కు చీఫ్ సూపరింటెండెంట్‌గా అడపాల ప్రసాదరావు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా నవీన్‌కుమార్‌లను నియమించారని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

**లయన్స్ క్లబ్**

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకున్నప్పుడే సమాజంలో గౌరవం లభిస్తుందని కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇనుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 8వ, 9వ తరగతి విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా శ్రద్ధగా చదువుకొని, తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు




తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. పేద విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతోనే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన లయన్స్ క్లబ్ జడ్పీ వెంకటరెడ్డి, పాస్ట్ జెడ్పీలు చిర్ర యకాంతం గౌడ్ లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. చదువు ఒక్కటే పేదరికాన్ని పారద్రోలే ఆయుధమని, లయన్స్ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యర్రం శ్రీరాములు, క్లబ్ సభ్యులు బెజ్జం ప్రేమ కుమార్, మారం సమ్మిరెడ్డి, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం యాకయ్య, అయ్యగారి పల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## స్కావెంజర్ల సమస్యలు పరిష్కరించాలి

**నెల్లికుదురు, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త**



ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర నాయకులు ఇసంపెల్లి సైదులు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. హైదరాబాదులో ప్రజావాణి లో తమ సమస్యలు విన్నవించడానికి వచ్చిన స్కావెంజర్ల వారిని ఉద్దేశించి రాష్ట్ర నాయకులు ఇసంపెల్లి సైదులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లకు కనీస వేతనం అమలు చేయాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల గుర్తించాలని ప్రభుత్వం ఇస్తున్న వేతనాన్ని తమ ఎకౌంట్లో జమ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో నమ్ముకుని కుటుంబం కు పోషణకు పెరుగుతున్న ధరలకు కుటుంబం భారం అయిపోతుందని తక్షణమే స్పందించి స్కావెంజర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నెమ్మది వెంకటేశ్వర్లు, మంజుల ప్రకాష్ ఐలమ్మ సుగుణ సురేష్ ముత్తయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పసిబిడ్డను హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్**

**నర్సింహులపేట ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



నాగర్ కర్నూలు జిల్లా కుమ్మర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత దారుణంగా అవమానియంగా కాలితో తన్ని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షి ంచాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ సిపిఎం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పండుగల ఉత్సవాలలో కుల వివక్ష అగ్రకుల దురంకారంతో దేవుని దగ్గరకి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి చెల్లిస్తాం కానీ రసీదు ఇవ్వాలని ప్రశ్నించినందుకు గణేష్ అనే రజక యువకుడిని విపరీతంగా కుట్టడం జరిగిందని తన తమ్ముడిని కొట్టవద్దని అక్క కీర్తి భార్య మోనిక కాళ్ళ మీద పడిన కనీసం కనికరించకుండా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని ఈ సంఘటనకు కారణకులైన వారిని కఠినంగా శిక్షి ంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సర్వన్ నకరికంటి స్వామి వెంకన్న ఎల్లయ్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**నరసింహుల పేట ఫిబ్రవరి 24 ప్రభావత వార్త**



మండల కేంద్రంలో మసీదులో రంజాన్ వేడుకల సందర్భంగా సర్పంచ్ పెదమాముల యాకయ్య ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మసీదులు ప్రత్యేక నమాజ్ ఏర్పాటు చేశారు ఈ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్ ఉపసర్పంచ్ కాస యాకయ్య వార్డు సభ్యులు గోపి శీను ముస్లిం మత పెద్దలు ఎండి జహూర్ మైనుద్దీన్ మున్వర్ మహబూబ్ ఖాన్ నయీమ్ పాషా మస్తాన్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తకు రెండేళ్ల జైలు శిక్ష

**భూపాలపల్లి కోర్టు సంచలన తీర్పు**

**మహదేవపూర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

భార్యను నిత్యం వేధించి ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో, నిందితుడు కాల్వ రాజుకు భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్స్ న్యాయస్థానం రెండేళ్ల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 3000 జరిమానా విధించింది. పెళ్ళయిన ఏడేళ్ల వరకు పిల్లలు కలగలేదనే నెపంతో శైలజ అనే మహిళను వేధించి, ఆమె 2017లో ఆత్మహత్య చేసుకునేలా కారణమైనందుకు న్యాయమూర్తి ఎ. నాగరాజు ఈ తీర్పును వెలువరించారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

**మల్హర్ రావు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఎంపీపీ ఎస్సీ కాలనీ పాఠశాల మరియు రామారావు పల్లి పాఠశాలలో మంగళవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందారపు రాకేష్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేసారపు సురేందర్, ఆకుల రాకేష్, జంజర్ల ప్రశాంత్, గుగ్గిళ్ళ రాజ్ కుమార్, ఇందారపు రంజిత్, ఇందారపు ఆకాష్ తదితరులు పాల్గొన్నారు



## మహాముత్తారంలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



మహాముత్తారం మండల కేంద్రంలో ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, వృద్దులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. పలువురు నాయకులు మాట్లాడుతూ..దుద్దిళ్ల శ్రీనుబాబు సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి నాయకత్వాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. సరస్వతి పుష్కరాల డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, మహాముత్తారం టౌన్ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గద్దం రాజబాబు, మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, ఉప సర్పంచ్ రావు నేను పూజిత కృష్ణంరాజు, మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బౌతు రాజేందర్, పోలంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రానేని వెంకటరాజు, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు మడం ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై కాంగ్రెస్ సర్కార్ దాటవేత వైఖరి : బీఆర్ఎస్

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రైతులను నమ్మించి వంచిస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని నమ్మబలికిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఏటా రెండు పంటలకు సకాలంలో పెట్టుబడి సాయం అందించి రైతును రాజును చేస్తే, నేటి కాంగ్రెస్ సర్కార్ నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. సంక్రాంతికి ఇస్తామని, ఆపై ఫిబ్రవరి 17న వేస్తామని చెప్పి మాట తప్పారని.. తాజాగా జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో కూడా రైతు భరోసాపై స్పష్టత ఇవ్వకపోవడం రైతులను మోసం చేయడమేనని మండిపడ్డారు. ఇనుగుర్తి బ్యాంకు పరిధిలో రైతులకు అందాల్సిన రూ.2 లక్షల రుణమాఫీ తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వీలైనంత త్వరగా రైతు భరోసా నిధులు విడుదల చేయకపోతే, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పని ప్రదేశాలలో కూలీలకు వసతులు కల్పించాలి : సర్పంచి

**నరసింహుల పేట ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



ఉపాధి హామీ పనులు జరిగే పనుల ప్రదేశాలలో కూలీలకు కావలసిన అన్ని వసతులను కల్పించాలని లోక్యతండ సర్పంచ్ రాజేందర్ నాయక్ అన్నారు. మంగళవారం లోక్యతండ శివారు పాండ్య తండాలో ఉపాధి హామీ పనులను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వంద రోజుల ఉపాధి హామీ పథకం కూలీలకు ఎంతో ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని ఇట్టి ఉపాధి హామీ పనులను కూలీలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# లయన్స్ క్లబ్ సేవలకు గుర్తింపు

**కేసముద్రం లయన్స్ క్లబ్‌కు 8 అవార్డులు**

**కేసముద్రం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త.**

....తొర్రూర్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన లయన్స్ క్లబ్ రీజినల్ దామెర సేవా సమ్మేళనం కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ కు ఎనిమిది అవార్డులు లభించినట్లు ఆ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, తమ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన శాశ్వత ప్రాజెక్టులు, రక్తదాన కార్యక్రమాలు, కంటి ఆపరేషన్లు, విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డులు అందుకున్నామని తెలిపారు. క్లబ్‌కు ఈ ఘనత సాధించేందుకు సహకరించిన క్లబ్ సభ్యులు, క్లబ్ పెద్దలందరికీ



ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ పాస్ట్ జడ్జీలు చిర్ర యకాంతం గౌడ్, యర్రం శ్రీరాములు, చార్టర్ ప్రెసిడెంట్ కే. చంద్రశేఖర్, జడ్జీ ఎం. వెంకటరెడ్డి, బెజ్జం ప్రేమ్ కుమార్, శామకూరి నర్సయ్య, లక్కాకుల సత్యనారాయణ, మలిశెట్టి శోభన్, గంజి వీరేందర్ రెడ్డి, దాసరి అశోక్, మారం సమ్మిరెడ్డి, మదిపెద్ది వెంకటేష్, బొల్లు సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**గంగారాం ఫిబ్రవరి 24, ప్రభతవార్త**



గంగారాం మండల కేంద్రం ఆశ్రమ పాఠశాల గంగారాం లో 10వ తరగతి ప్రి ఫైనల్ పరీక్షలు జరుగుతున్నా సందర్భంగా కొత్తగూడ, ఎ టిడీఓ భాస్కర్ మంగళవారం సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సమావేశంలో ,ఏటీడీఓ మాట్లాడుతూ వచ్చే నెలలో 10 వ తరగతి లో ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణులు కావాలి అని విద్యార్థులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో లో ప్రధానోపాధ్యాయులు కల్తీ కాంతారావు, డిప్యూటీ వార్డెన్ పాపారావు, సీఆర్పీ సుధాకర్, పిడి, రేగా రమేష్, తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులు

**. కేసముద్రం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త...**

.తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ 8 వారాల్లో ఇవ్వాలని హైకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడంతో కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారులు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సమావేశమై హైకోర్టు తీర్పు ఉద్యమకారులకు అనుకూలంగా ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ 8 వారాల్లో ఇవ్వాలని హైకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చినందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విధివిధానాలు ప్రకటించి, సంబంధిత జీ.వో. విడుదల చేయాలని, వీటితో పాటు కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలైన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, మరణించిన ఉద్యమకారుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, అర్హత ఉన్న ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. పిసిసి సభ్యులు గుగులోత్ దస్రూనాయక్



మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, భట్టు శ్రీనివాస్, శివారపు శ్రీధర్, గంధసిరి సోమన్న, వంగాల అశోక్, పింగిళి శ్రీనివాస్, జనిగల కొమురెల్లి, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, మంచు సూరయ్య, కీర్తి సమ్మయ్య, మాందాటి ఆంజనేయులు, గాండ్ల మలేంద్రం పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సాయం

**గూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



పట్టణంలోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయ వీధికి చెందిన బైరగోని లక్ష్మి ఇటీవల మృతి చెందగా ఆలయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆమె కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు తమ వంతుగా రూ. 20500ల ఆర్థికసాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణస్వామి సేవాసమితి ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# జేబులో సెల్‌ఫోన్లొద్దు చేతికి గడియారాలొద్దు

**వార్షిక పరీక్షలకు ఇంటర్ విద్యార్థులకు ఆంక్షలు**

**నేటి నుండి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు**

**గూడూరు పరీక్షా కేంద్రం నుండి 460 మంది**

**గూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

వార్షిక పరీక్షలకు హాజరయ్యే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంటర్ బోర్డు పలు ఆంక్షలు విధించింది. పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థులు తమ వెంట సెల్‌ఫోన్లు తేవద్దని, చేతి గడియారాలు, కాళ్లకు షూస్ ధరించి రావద్దని జారీ చేసిన ఆదేశాలను పరీక్షాకేంద్రాల నిర్వాహకులు పకడ్బందీగా అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు టైం తెలుసుకోవడానికి ప్రతి హాల్‌లో గోడ గడియారాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 25 నుండి రాష్ట్ర వ్యాప్తంగా మొదలు కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను గూడూరులో కూడా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసారు. ఎప్పటిలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇందుకొరకు కళాశాల భవన సముదాయంలోని 5 హాల్స్‌ను కేటాయించి హాల్‌టికెట్ నంబర్ల వారీగా ఆయా గదుల్లో నంబరింగ్ వేసి సిట్టింగ్ ఏర్పాట్లు చేసారు. ప్రతి గదిలో సిసి కెమెరాల నిఘాను ఏర్పాటు చేసారు. ఈనెల 25 నుండి మార్చి 13 వరకు వార్షిక పరీక్షలు కొనసాగనుండగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సమయం కేటాయించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తున్న ఆ కళాశాల ప్రిన్సిపాల్ వరుశురాములు 'ప్రభాతవార్త' తో మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులతో పాటు మండలంలోని మరో మూడు ప్రభుత్వ కళాశాలలకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 460 మంది వార్షిక పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో 248 మంది ప్రథమ సంవత్సర, 212 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. గూడూరు



జూనియర్ కళాశాల నుండి 115 మంది, మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల కళాశాల నుండి 108 మంది, బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా బాలికల గురుకుల కళాశాల నుండి 85 మంది, మట్టెవాడ శివారులోని జ్యోతిబాపూలే బాలికల గురుకులం నుండి 150 మంది తమ కేంద్రంలో వార్షిక పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా హాల్స్‌లో మంగళవారం సిట్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేసి సిసి కెమెరాలు బిగించినట్లు తెలిపారు. సెల్‌ఫోన్స్, రిస్ట్‌వాచ్‌లు, కాళ్లకు బూట్లు ధరించి రావడానికి విద్యార్థులకు అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రానికి నిర్దేశించిన సమయానికి విద్యార్థులు చేరుకోవాలని, ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని, గ్రేస్ పిరియడ్‌గా ఇచ్చిన ఐదు నిమిషాల సమయం (9-05) తర్వాత విద్యార్థులను ఎట్టి పరిస్థితిలో పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని అన్నారు. పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్లుగా 15 మందిని నియమించడం జరిగిందని, డిపార్ట్‌మెంటల్ అధికారిగా ఎండి షాహిద్ వ్యవహరించనున్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ జరిగేవిధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# పసిపాప మృతికి కారకులను అరెస్టు చేయాలి

**గూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

నాగర్‌కర్నూలు జిల్లా తాండూర్ మండలంలోని మల్లన్న జాతరలో రజక కుటుంబానికి చెందిన ఐదు నెలల పసికందు మరణానికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎదునూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. కృతజ్ఞానికి, కుల దురహంకారానికి పరాకాష్టగా నిలిచిన ఈ అమానుష సంఘటన సిఎం స్వంత జిల్లాలో జరగడం సభ్యసమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నదన్నారు. ఈ సంఘటనను తమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఈ ఘటనను కేవలం ఒక కుటుంబం జరిగిన దాడిగా కాకుండా మహిళల గౌరవంపై, దళిత, బీసీ సమాజంపై, మానవ హక్కులపై జరిగిన చూడాలని, అగ్రకులానికి చెందిన నిందితులను వారి అనుచరులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఈ ఘటన జరిగి ఐదు రోజులు దాటినా నిందితులను ఇంకా అరెస్టు చేయకపోవడం ఆందోళనకరమైన విశయమన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భాధితులకు న్యాయం జరిగే వరకు ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు పోరాటాలు కొనసాగించాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

**గూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నియామకం ఎవరికీ తెలియకుండా, ఏకపక్షంగా వేసినదానికి నిరసనగా తాము బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా కొనసాగిన ముత్యం సుధాకర్, అనపురపు సుధాకర్‌లు తెలిపారు. తమతో పాటు మొత్తం 40 కుటుంబాలకు చెందిన వారు పార్టీకి రాజీనామా చేస్తూ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు రాజీనామా పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతి ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ పదవికి పోటీలో నిలిపేందుకు గ్రామశాఖ నిర్ణయం తీసుకోగా దీనికి వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తులు పార్టీని విచ్ఛిన్నం చేసే



ప్రయత్నం చేసారని, అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని, దీంతో కార్యకర్తలు నిరుత్సాహానికి గురయ్యారని అన్నారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పని చేసిన వ్యక్తులతోనే మళ్లీ గ్రామ కమిటీని వేసి ప్రకటించారని, దీనిని నిరసిస్తూ తాము పార్టీకి రాజీనామా చేస్తున్నామని తెలిపారు. బిసి సెల్ అధ్యక్షుడు బొద్దుల ఆనంద్, కార్యదర్శి అనపురపు యాకయ్యలతో పాటు 40 మంది రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

# డిటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

**గూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

డిటిఎఫ్ గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా బోడ దూప్‌సింగ్, గజ్జి మల్లేష్‌లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అడెపు యాకయ్య, ఎస్‌కె సలీమాబేగం, నాంపల్లి మల్లయ్య, కార్యదర్శులుగా కుమారస్వామి, సాయిలు, రమేష్, జిల్లా కౌన్సిలర్లుగా కృష్ణమూర్తి, నిర్మ, హరిశంకర్, శ్రీనివాస్, లక్ష్మయ్య, చంద, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ యాకయ్య, మల్లారెడ్డి, రాజు, సులోచన, రవీందర్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# బ్రిడ్జి పనుల పై అర్ డి ఓ నజర్

**అధికారులతో బ్రిడ్జి పనులు పరిశీలన**
**నిధులు ఉన్న పనుల జాప్యం పై ఆరా..**
**ఏడాది గా సాగుతున్న పనులపై సిరియస్**
**త్వరలో పనులు పూర్తి చేస్తామంటూ హామీ**



వరంగల్ సిటి ఫిబ్రవరి24 ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ జాన్ పీరీలు,ఆదర్శనగర్ గ్రామం లో నత్తనడకన సాగుతున్న పెద్ద బ్రిడ్జి పనుల పై వరంగల్ జిల్లా అర్ డి ఓ టి సుమ



సంబంధిత అధికారుల తో కలిసి మంగళవారం పరిశీలించారు.సంవత్సరకాలం పాటు సాగుతున్న జాన్ పీరీలు,ఆదర్శనగర్ అండర్ రైల్వే పెద్ద బ్రిడ్జి పనుల జాప్యం పై రెవెన్యూ,కుడా, రైల్వే, కాంట్రాక్టర్ లతో చర్చించారు.సంబంధిత శాఖల అధికారుల తో పర్యవేక్షణ చేసి బ్రిడ్జి పనులు కొనసాగించుటకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత సంవత్సరం లో బ్రిడ్జి పనులకు సంబంధించి 13 కోట్ల రూపాయలు విడుదలైన కూడా పనులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.పూర్తి స్థాయి లో పనులు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు.దానికి కావాల్సిన పూర్తి సమాచారాన్ని సంబంధిత అధికారులు సేకరించాలని ఆదేశించారు.ఆర్ డి ఓ సుమ జాన్ పీరీలు , ఆదర్శనగర్ లోని చిన్న బ్రిడ్జి,పెద్ద బ్రిడ్జి పనులను కుడా పి.వో అజీత్ రెడ్డి,తహసీల్దార్ ఇక్బాల్,ఆర్.ఐ కీర్తన్,రైల్వే జెఈ వెంకట్ రెడ్డి,రైల్వే వర్క్ ఇన్స్పెక్టర్ అఖిల్,కంట్రాక్టర్ ప్రసాద్ రెడ్డి లతో కలిసి పరిశీలించిన అనంతరం పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.గత సంవత్సరం లో కేంద్ర ప్రభుత్వం నుండి 13 కోట్ల బడ్జెట్ నిధులను, బ్రిడ్జి పనుల ను అంచనా వేశారు.రైల్వే భూములకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్ద బ్రిడ్జి కి కావాల్సిన భూములను సేకరించే క్రమం లో ఖర్చు తో కూడిన వివరాలు ఖచ్చితత్వం గా ఉండాలని బడ్జెట్ కు మించకుండ చూసుకోవాలని అధికారులకు తెలిపారు.అలాగే చిన్న బ్రిడ్జి నిర్మాణం క్రమంలో జరుగుతున్న నష్టాలను గ్రామాస్తులను అడిగి తెలుసుకున్నారు.

**బ్రిడ్జి పనులకు అడ్డు పడుతున్న పెద్దలు కొందరు**

రాజకీయ పెద్దలు పెద్ద బ్రిడ్జి పనుల కు అడ్డుపడుతున్నారని జాన్ పీరీలు, ఆదర్శనగర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అర్ డి ఓ కు వివరించారు. చిన్న బ్రిడ్జి నిర్మాణం వలన గ్రామాలకు పెద్ద వాహనాల రాకపోకల కు ఇబ్బందులు ఎదురు అవుతాయని అన్నారు.జాన్ పీరీలు, ఆదర్శనగర్,చింతల్, స్తంభం పెల్లి,వసంత పూర్, వెంకట పూర్,సాయి నగర్, చందవదన్ కాలని,ఖిలా వరంగల్ తూర్పు గ్రామాలకు పెద్ద బ్రిడ్జి నిర్మాణం తో రవాణా సులభతరంగా ఉంటుందని అర్ డి ఓ కు మొరపెట్టుకున్నారు. దానితో స్పందించిన అర్డిఓ ఐదుగురు తో ఒక కమిటీ వేసి తప్పకుండా పెద్ద బ్రిడ్జి పనులు పూర్తి స్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చారని జాన్ పీరీలు,ఆదర్శ నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గోపగాని శంకర్, ప్రధాన కార్యదర్శిగా షేక్ మాశుక్,గౌరవ అధ్యక్షులు యం.డి జానీ, రావుల యాదగిరి, హిమయతుల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల రాజు,తాజొద్దీన్ మాజీ ఎంపీటీసీ షమీమ్ బేగం, ఉపాధ్యక్షులు సలీం, గఫూర్,రబ్బానీ, సలహాదారులు ఎం.డి అఫ్జల్, రవీందర్,నర్సింహా రెడ్డి,సయ్యద్ జానీ, రహ్మత్, వేణు,షబ్బీర్, ఇమ్రాన్, మసూద్,రాజెష్, కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు

## ఆర్ట్స్ కళాశాలమెగా జాబ్‌మేళాలో 50మందికి ఉద్యోగాలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఉపాధికల్పన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళా విజయవంతమైంది. మొత్తం 12 కంపెనీలు పాల్గొన్న ఈ నియామక కార్యక్రమంలో కళాశాలకు చెందిన 50మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు సాధించినట్లు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుకరి జ్యోతి తెలిపారు. కళాశాల ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ ప్లేస్మెంట్ సెల్ సమన్వయంతో పాల్గొన్న 12కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. కళాశాల సహాయక రిజిస్ట్రార్ శ్రీలత, విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ రెండో గేట్‌వద్ద పెండింగ్లో ఉన్న 8500కోట్ల పైగా స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీలను విద్యను పట్టించుకోకుండా విద్యార్థులను విద్యకు దూరంచేసే కుట్ర చేస్తుందన్నారు. 5వేల కోట్లతో విగ్రహాలు పెట్టడానికున్న సోయి, 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ఈ ప్రభుత్వానికి కనిపిస్తే లేదా అన్నారు. మేకల జ్ఞానేశ్వర్, డా.నిమ్మల రాజేష్, సాయి, అఖిల్, రాజు, రజినీకాంత్ పాల్గొన్నారు.

## వాయిదా పడిన పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షల షెడ్యూలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

వాయిదా పడిన కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి.మొదటి సెమిస్టర్, ఎం.బి.ఎ. మొదటి సెమిస్టర్, ఎం.సి.ఎ మొదటి సెమిస్టర్ పరిక్షల రేవైజేడ్ టైం టేబుల్‌ను విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ అసిం ఇక్బాల్ విడుదల చేశారు. పి.జి. మొదటి సెమిస్టర్ మొదటి పేపర్ మార్చి 5వ తేదిన, రెండవ పేపర్ మార్చి 7వ తేదిన, మూడవ పేపర్ మార్చి 10వ తేదిన, నాల్గవ పేపర్ మార్చి 12వ తేదిన, ఐదవ పేపర్ మార్చి 16వ తేదిన, అరవ పేపర్ మార్చి 18వ తేదిన ముందుగా ప్రకటించిన సెంటర్‌లో మద్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య జరుగుతాయి అని ఉత్తర్వులలో పేర్కొన్నారు. అదే విధంగా ఎం.బి.ఎ. మొదటి సెమిస్టర్ మొదటి పేపెర్ మార్చి 6వ తేదిన; రెండవ పేపర్ మార్చి 9వ తేదిన, మూడవ పేపర్ మార్చి 11వ తేదిన, నాల్గవ పేపర్ మార్చి 13 వ తేదిన, ఐదవ పేపర్ మార్చి 17వ తేదిన, అరవ పేపర్ మార్చి 20వ తేదిన, ఏడవ పేపర్ మార్చి 24వ తేదిన, ముందుగా ప్రకటించిన సెంటర్‌లో మద్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య జరుగుతాయి,అదే విధంగా ఎం.సి.ఎ. మొదటి పేపర్ మార్చి 6వ తేదిన, రెండవ పేపర్ మార్చి 9వ తేదిన, మూడవ పేపర్ మార్చి 11వ తేదిన, నాల్గవ పేపెర్ మార్చి 13వ తేదిన, ఐదవ పేపర్ మార్చి 17వ తేదిన ముందుగా ప్రకటించిన సెంటర్‌లో మద్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య జరుగుతాయని పేర్కొన్నారు.

## సూర్య తండా ఎస్సారెస్పీ కెనాల్ మట్టి అక్రమంగా తరలింపు

**నలుగురిపై కేసు నమోదు.**

గీసుగొండ ప్రభాతవార్త .

కొమ్మాల జాతర అభివృద్ధి పనిలో భాగంగా రోడ్లు వేయుటకి సూర్య తండా గ్రామ శివారులోని శిశిశిశి కెనాల్ నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ అట్టి కాంట్రాక్టర్ రిదితీ సహాయంతో మట్టిని తీస్తుండగా పట్టుకొని జేసీబీ,3 ట్రాక్టర్ లు సీజ్ చేసి, ఆ డ్రైవర్ల పై కేసు నమోదు చేసారు.కొంతమంది వ్యక్తులు పోలీస్ శాఖ అనుమతులతోనె మట్టి రవాణా చేస్తున్నట్టుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.కాని దాంట్లో ఎటువంటి నిజం లేదు.. .నిందితుల వివరాలోకి వెళితే 1.బుక్క వేణు, మహేశ్వరం, నర్సంపేట. 2.నాయనబోయిన రాజు /మహేశ్వరం ,నర్సంపేట. 3.తుత్తురు రవి. మహేశ్వరం నర్సంపేట.4.బూర్గుల కొమురయ మహేశ్వరం నర్సంపేట. వీరిపై కేసు నమోదు చేశామని ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ తెలిపారు.

# సౌర శక్తితోనే విద్యుత్ ఆదా

**టీజీ ఎన్ పీడీసీఎల్**
**సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడానికి సౌర విద్యుత్ (సోలార్ పవర్ ) ఉత్తమ మార్గమని టీజీఎన్ పీడీసీఎ ల్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ ) కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. మంగళవారం కాటారంలో నిర్వహించిన సౌర ప్యానెల్ లబ్ధిదారుల అవగాహన సదస్సు మరియు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకుని ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మరియు గృహ అవసరాలకు సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు కాటారం గ్రామంలో 90పై చిలుకు భవనాలకు సోలార్ ప్యానల్ లను బిగించినట్లు తెలిపారు. కాటారం గ్రామంలో 90 శాతం మేర పెంకుటిల్లు, రేకుల షెడ్ లు మాత్రమే ఉన్నాయని, దీనితో అసలైన నిరుపేద లబ్ధిదారునికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ సౌరశక్తి ప్యానెల్ పథకం అందకుండా పోతుందని కాటారం గ్రామస్తులు సిఎండి ఎదుట వాపోయారు. వెంటనే స్పందించిన సీఎం డి అన్ని ఇండ్లకు సౌర శక్తిని ఇచ్చేలా కాటారం గ్రామాల్లో గ్రామంలో 100!! మంజూరైన వాటికి సౌరశక్తి ప్యానెల్ లను బిగించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా కాటారం డివిజన్లో మంజూరైన విద్యుత్తు డిఈ కార్యాలయంతో పాటు ఈఆర్వో కార్యాలయానికి స్థలాలను పరిశీలించడం జరుగుతుందని, తాత్కాలికంగా కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ భవనాలలో ఇట్టి కార్యాలయాలను ఏర్పాటు చేయడం కొరకు సన్నాహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అతి త్వరలో కార్యాలయాల్లోని సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించి ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కాటారం డివిజన్ పరిధిలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరాను అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. అదేవిధంగా కాటారం మండలంలోని దేవారంపల్లి గ్రామానికి చెందిన ఆన్ మ్యాండ్ వర్కర్ గుడిపాటి అనంతరెడ్డి విధుల్లో భాగంగా ప్రమాదం భారిన పడగా గత కొన్ని సంవత్సరాలుగా కాళ్ల చేతులు పనిచేయకపోగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాడు. కాగా సీఎండిని అనంతరెడ్డితో పాటు వారి కుటుంబంతో సహా కలిసి వారి సమస్యలను వెలిబుచ్చుకున్నారు. న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతామని సిఎండి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎండీతో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ఈ బి. మల్హార్, టెక్నికల్ డివిజనల్ ఇంజనీర్ జగదీశ్ , కాటారం డివిజనల్ ఇంజనీర్ డి. నాగరాజు, రెడ్కో జిల్లా మేనేజర్ మహేందర్ రెడ్డి , కాటారం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బి. రమేష్, కాటారం ఏఈ బి. ఉపేందర్, లైన్ ఇన్స్పెక్టర్ మద్ది కిరణ్ కాంత్, స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో వినియోగదారులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న ఫర్టిలైజర్ యాప్

**-జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత**

మహబూబాబాద్
అగ్రికల్చర్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ మహబూబాబాద్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందని జిల్లా వ్యవసాయ అధికారిణి బి.సరిత తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు 74,311 మంది రైతులు 2,90,334యూరియా బస్తాలను యాప్ ద్వారా బుక్ చేసుకున్నారని, 2,52,042బస్తాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. యాప్ ద్వారా రైతులు జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి పంట రకాన్ని బట్టి, విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ వద్ద అయినా, ఏ సొసైటిలోనైనా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24గంటల లోపు రైతు సదరు షాప్ వద్ద యూరియా బస్తా



కొనుగోలు చేయవచ్చున్నారు. ఇతర కారణాలచేత తీసుకొని యెడల మరల యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చని సూచించారు. రైతులకు అవగాహన కల్పించడానికి వ్యవసాయ శాఖ ద్వారా వాలంటీర్‌ను నియమించడం జరిగిందన్నారు. రైతులందరూ ఈ యాప్‌ను వినియోగించుకొని యూరియాను కొనోగోలు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా క్యూలైన్లో నిలబడాల్సిన అవసరం లేదని, సమయం ఆదా అవుతుందని, యాప్ సులభతరంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## జ్ఞానం ఉత్పత్తి విధానం శతావధానం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

"జ్ఞాన ఉత్పత్తి విధానం శతావధానం" అని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో కాకతీయ పద్య కవితా వేదిక అధ్యక్షులు కంది శంకరయ్య అధ్యక్షతన, విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సంబరాలలో భాగంగా, తెలుగు విభాగ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన "అవధాన ప్రియ చేపురి శ్రీరామ్ శతావధానం" ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరంతర అభ్యాసం సాధన ద్వారానే ప్రతిభ వికసిస్తుందని తెలిపారు. అవధాన ప్రక్రియ అభినందనీయం మాత్రమే కాకుండా భారతీయ జ్ఞానవ్యవస్థలో ఒక ముఖ్యభాగమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ డాక్టర్ మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ, తెలుగు భాష గొప్ప సాహిత్య రూపాలను కలిగిన ప్రాచీన, సజీవ భాష అని అన్నారు. పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు మాట్లాడుతూ మూడురోజుల కార్యక్రమంలో అవధాన ప్రక్రియ ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందారన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎం.లింగయ్య, కృష్ణయ్య, వెంకట్ రమణశర్మ, మారుమాముల దత్తాత్రేయ శర్మ, డాక్టర్ కర్రె సదాశివ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పృచ్ఛకులు, ప్రశ్నికులు మరియు ఇతర విశిష్ట అతిథులను శాలువాలతో సన్మానించారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

పలిమెల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు, అభిమానులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని, ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు జరిపారు. నాయకులు కేక్ కట్ చేసి, పరస్పరం మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దందేర రాజేందర్ మాట్లాడుతూ..దుద్దిల్లా శ్రీను బాబు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. ఆయన యువతకు ఆదర్శంగా నిలుస్తూ, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతున్నారని తెలిపారు. శ్రీను బాబు సేవలను గుర్తించి, పలిమెల మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం గర్వకారణమని అన్నారు.

ప్రజా సమస్యల్లో ముందుండే నాయకుడు...

మండలంలోని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, పార్టీ కార్యకర్తలకు మార్గదర్శకత్వం చేస్తున్న నాయకుడిగా శ్రీను బాబు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడి వ్యక్తి కి తీవ్ర గాయాలు

రామడుగు, ప్రభాతవార్త:



రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బుర్ర లచ్చగౌడ్ కుల వృత్తి లో భాగంగా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారిపోవడంతో చెట్టుపై నుండి కింద పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు గ్రామస్థులు ఆయనను సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై గౌడ కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ నిరుపేద కుటుంబానికి చెందిన లచ్చగౌడ్ చికిత్స ఖర్చులు కుటుంబ పోషణ కోసం ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

## రజకులపై దాడికి నిరసనగా ధర్నా

రామడుగు, ప్రభాతవార్త:



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా రజకులపై అగ్రవర్ణ కులాల దాడిని నిరసిస్తూ.. రామడుగు మండల కేంద్రంలో మంగళవారం వివిధ మండలాల రజక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు గంటకు పైగా ధర్నా నిర్వహించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో పోలీసులు వచ్చి ఆందోళన కారులను శాంతింప చేశారు. ఈ సందర్భంగా వివిధ మండలాలరజక సంఘం అధ్యక్షులు మల్లేశంరాజేశం రమేష్ లు మాట్లాడుతూ రజకులపై దాడి చేసి చిన్నారిని చంపేసిన ఘటన హేయనీయమని దోషులను వెంటనే శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. రామడుగు గంగాధర పెగడపల్లి మండలాల అధ్యక్షులు ఎడవెల్లి మల్లేశం రాగల్ల రమేష్ లింగంపల్లి రాజేశం సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ నివారణకు అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు




మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని నూకపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా లో లో వోల్టేజ్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని పలువురు రామన్నపేట ఏఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకురావడంతో, స్పందించిన రామన్నపేట విద్యుత్ ఆకునూరి శ్రీనివాస్ గ్రామంలో 25 కె.వి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించి, ఈ మేరకు గ్రామస్తుల సమక్షంలో ట్రాన్స్ఫార్మర్ను మంగళవారం ప్రారంభించారు, తమ సమస్యను పరిష్కరించిన ఏఈ శ్రీనివాసు ను పలువురు కృతజ్ఞతలు తెలిపారు,

## రైతులు భూసార కార్డు ప్రయోజనాలు పొందాలి

మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని మానాల రైతు వేదికలోమంగళవారం రసాయన ఎరువులు, భూసార పరీక్షలపై రైతులకు మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు, రైతులు తప్పనిసరిగా తమ భూమిలోని మట్టి నమూనాలను సేకరించుకుని దగ్గరలో గల కెవికె లేదా వ్యవసాయ పరిశోధన కేంద్రం లేదా వైఎస్ఆర్ శాఖ ఇచ్చిన భూసార పరీక్షలకు అందజేయాలని, భూసార పరీక్షల అనంతరం రైతులకు అందజేసే భూసార కార్డు లో భూమిలో ఏ పోషకాలు ఎక్కువ లేదా తక్కువ ఉన్నది తెలియజేయడం జరుగుతుందని, దీని ఆధారంగా రైతులు వివిధ పంటలకు సిఫారసు చేసిన రసాయనకై ఎరువులు మాత్రమే వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు, దీనివల్ల అధిక దిగుబడులతో పాటు ఎరువుల దుర్వినియోగం తగ్గుతుందన్నారు, కార్యక్రమంలో ఏఈఓ మంజుల, శ్రీలేఖ తోపాటు రైతులు పాల్గొన్నారు,




## వేధింపులు భరించలేక కెనాల్‌లో దూకి మహిళ ఆత్మహత్య

మల్యాల /ప్రభాతవార్త



నూక పల్లి అర్బన్ కాలనీకి చెందిన కనగల అనూష (39)మంగళవారం అప్పు ఇచ్చిన వారి వేధింపులు భరించలేక రాజారం కాకతీయ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు, భర్త కనగల లక్ష్మణ్ బాబు వెల్డింగ్ వర్క్ చేసేవాడని, భార్య అనూష ఇంటిలో టైలరింగ్ చేస్తూ జీవిస్తుండగా, అనూష స్వగ్రామమైన విజయవాడ లోని కొనవెన్ను కు చెందిన శిరీష వద్ద రూ,ఒక లక్ష అప్పుగా తీసుకునీ కొంత చెల్లించి మిగతా ఆరోగ్యం బాగాలేనందున బాకీ పడింది, దీంతో మంగళవారం శిరీష తో పాటు నౌషిత, సతీష్, ఓంకార్ లు కారు లో అనూష ఇంటికి వచ్చి డబ్బులు ఎప్పుడు ఇస్తావు? నానా బూతులు తో తిట్టి ,వేధించి, కట్టకపోతే చావనైనా చావు,,, అంటూ తీవ్రంగా వేధించడంతో తీవ్ర మనోవేదనకు గురైన అనూష జగిత్యాల కు వెళ్లే ఆటోలో రాజారం కెనాల్ లో దూకి ఆత్మహత్య చేసుకుందనీ, ఈ మేరకు భర్త లక్ష్మణ్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

## ఘనంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం జిల్లా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ కొండి సతీష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ నిరంతరం ప్రజాసేవ చేస్తున్న నాయకుడు శ్రీనుబాబు అని కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందించి సమస్య పరిష్కారం చేసే ఆపద్బంధవుడు శ్రీనుబాబు అని ప్రశంసించారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. శ్రీనుబాబు ఇలాంటి జన్మదిన వేడుకలను నిండు నూరేళ్లు జరుపుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని నాయకులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సంకె రామూర్తి, ఈర్ల ప్రవీణ్, మామిడి రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తేలుకుంట లో ఉచిత మెగా వైద్య శిబిరం

జూలపల్లి, ప్రభాతవార్త:

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం జూలపల్లి మండలం తేలుకుంట గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో వైద్య బృందం 150 మందికి పైన పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెలవులకు సంబంధం లేకుండా 24 గంటల వైద్య సేవలు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉంటాయని అన్నారు. కార్పొరేట్ హాస్పటల్ లో సైతం ప్రభుత్వ ఆరోగ్య శ్రీ, ఆరోగ్య భద్రత, ఈహెచ్ఎస్ ఇన్సూరెన్స్ వంటి నగదు రహిత సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, వార్డు సభ్యులు మేకల శంకర్, గొడిసెల కృష్ణ, సంగెం వేణు గోపాల్, పంచాయతీ కార్యదర్శి గాదం సతీష్, వైద్య బృందం, కారొబార్ పొడేటి సతీష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పదేళ్లలో చేసిందేమీ లేదు అభివృద్ధి పనుల్లో శూన్యం

### అసత్య ప్రచారాల్లో ప్రథమం
### మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విమర్శలు

**ఫిబ్రవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డబ్బు కోసం చేసే రాజకీయాలకే బీఆర్ఎస్ పరిమితమైందని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధిని కుంటుపడేసి, ఇప్పుడు విమర్శలనే ఆయుధంగా చేసుకుని జిల్లాల్లో జెమిని సర్కస్ మాదిరిగా పర్యటనలు చేస్తున్నారు" అని ఆయన అన్నారు. చేసిన పనులు లేకపోవడంతో రోజువారీ ఆరోపణలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. మూడు రోజులుగా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచిస్తోంది. పదేళ్లలో చేయలేని వారు ఇప్పుడు పరిశీలన పేరుతో మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. దాదాపు పూర్తికావొచ్చిన దవాఖానను బయట నుంచే చూసి విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి ఆధునిక పరికరాలు విదేశాల నుంచి రానున్నందున కొంత జాప్యం సహజమని వివరించారు. వరంగల్ మాజీ నేతలకు ఎమ్మెల్యే సూటి ప్రశ్నలు సంధించారు ఉమ్మడి వరంగల్ జిల్లాను విభజించినప్పుడు కానీ, నిధుల కేటాయింపుల విషయంలో కానీ మీ నాయకులను ఎప్పుడైనా ప్రశ్నించారా? మీ కాలంలో జరిగిన అభివృద్ధి ఎంత, గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఎంత అనే అంశంపై చర్చకు సిద్ధమా?" అని సవాల్ విసిరారు. బినామీ పేర్లతో కోట్ల రూపాయలు కూడబెట్టిన నేతలు ఇప్పుడు పారదర్శకతపై మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. టెక్స్టైల్ పేరుతో అట్టహాసంగా ప్రకటించిన ప్రాజెక్టులు భూమి దశ దాటలేదని



విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందని, రెండున్నరేళ్లలో తీసుకొచ్చిన పనులు ఎటువంటి అవకతవకలు లేకుండా సాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లపై కమిషన్ల ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. "సలహాలు ఉంటే ఇవ్వండి. ఎన్నికల వరకు రాజకీయాలు చేద్దాం. కానీ దాడుల రాజకీయాలను నేను ఎప్పుడూ ప్రోత్సహించలేదు" అని అన్నారు. గౌరవ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. ఎన్నికల సమయంలో తప్పకుండా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోండి. మీ ఓటు హక్కు వినియోగించుకోలేని పక్షంలో గూండాలు, రౌడీలు రాజ్యమేలుతారని. చదువుకున్న విజ్ఞవంతులుగా మీరు సరైన సమయంలో రానున్న ఎన్నికల్లో నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ప్రజల తీర్పే తుది తీర్పు అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, జిల్లా ఆర్టిఏ మెంబెర్ పల్లకొండ సతీష్, ఆలయ కమిటీ డైరెక్టర్ సతీష్, బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్, లక్ష్మారెడ్డి, నాయకులు నలుబోల సతీష్, సుగుణాకర్ రెడ్డి, తడుక సుమన్, పున్నం నాగరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేటలో వివోఏలకు 'లఖ్పతి దీది'పై శిక్షణ

**శాయంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త,**



శాయంపేట మండలం కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయంలో వివోఏలకు 'లఖ్పతి దీది' కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ పలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సరిత డీపీఎం (ఫార్మ్) మేడం ఆధ్వర్యంలో టీఓటీలు దివాకర్ రాయ్ (ఏపీఎం), రాజు, సీసీలు కలిసి వివోఏలకు 'లఖ్పతి దీది' కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానం, గ్రూపుల బలోపేతం, ఆదాయ వనరుల అభివృద్ధి వంటి అంశాలపై శిక్షణ అందించారు. అలాగే డీపీఎం (ఐబీ) దయాకర్, ఏపీఎంలు వేణుగోపాలరావు, రవీందర్, సీసీలు, వివోఏలు, ఎంఎస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా సంఘాల ద్వారా గ్రామీణ కుటుంబాల ఆదాయాన్ని పెంచే దిశగా సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

## రామన్నగూడెంలో రైతు నమోదు కార్యక్రమం నిర్వహన

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త):**

జాజి రెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం రైతు నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతుల వివరాలను సేకరించి నమోదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్నాటి వెంకన్న రైతులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గణేష్, ఏఈఓ శోభారాణి, ఉపసర్పంచ్ రవిందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు మాగి మీనాక్షి , మర్రి లతీఫ్, తవిటి సైదులు, శారద నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

## కుల అహంకార దాడికి పాల్పడి 2నెలల పసి పాప ప్రాణాలు తీసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఫిబ్రవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**




:నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుల అహంకార దాడికి పాల్పడి, 2నెలల పసి పాప ను కాలుతో తన్ని ప్రాణాలు తీసిన నిందితులందరిని వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పి.డి.ఎస్.యు. వరంగల్‌హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం ముందు ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి అజయ్ లు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఆరు రోజుల క్రితం టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారనే కారణం తో చాకలి కులస్తులు ఐన గణేష్, చంద్రకళ, మోనిక ల పై అదే గ్రామానికి చెందిన సర్పంచ్ తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మధు రెడ్డి లతో పాటు ఇంకొందరు రెడ్డి కులస్తులు కలిసి...రాయలేని భాష తో బూతులు తిడుతూ.. దురహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై భౌతిక దాడికి పాల్పడి, రెండు నెలల పసిబిడ్డని కాలు తో తన్ని చంపారు. ఈ అగ్రకుల దురహంకార సంఘటనను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అంతే కాకుండా నిందితులందరిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యత రహితంగా వ్యవహరించిన స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహిస్తున్న సంబంధిత పోలీసు అధికారలను తక్షణమే విధుల నుంచి తొలగించాలని, వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా సహాయ కార్యదర్శి వంశీ, జిల్లా నాయకులు చరణ్, వివేక్, శివ, ధనూష్, అరవింద్, ఆధిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో"అరైవ్ అండ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 24**



ఆత్మకూరు మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం పెంపొందించేందుకు మంగళవారం "అరైవ్ అండ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీ పరకాల సతీష్ బాబు, ఉన్నతాధికారి మనిషా నెహ్రా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిరక్ష్య డ్రైవింగ్, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ,సీట్ బెల్ట్ వినియోగించకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత తమ ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఐదుగురికి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ వాడకం వల్ల తల గాయాలు తగ్గి ప్రాణాలు రక్షించబడతాయని అధికారులు వివరించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పోచమ్మ ఆలయం నుంచి గూడేపాడ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలి, హెల్మెట్ ధరించాలి, సురక్షితంగా ప్రయాణించాలి అనే సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత చైతన్యం కలిగిందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ సంతోష్ , ఎస్ఐలు తిరుపతి, సతీష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలకులకు మాలలపై కక్ష తగదు

### పిల్లి సుధాకర్ రాష్ట్ర అధ్యక్షులు

**ఫిబ్రవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

జాతీయ మాల మహానాడు హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక మాల భవన్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ హాజరై మాట్లాడుతూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం అన్నదమ్ములు గా ఉన్న మాల, మాదిగలను వర్గీకరణ పేరుతో విడగొట్టారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా నష్టపోతున్నామని మాలలు గొంతెత్తేసరికి రోస్టర్ విధానాన్ని జీవో 99 ద్వారా తీసుకువచ్చి మూలిగే నక్కపై తాటి పండు పడినట్లు మాలలకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో తీవ్ర అన్యాయానికి ప్రభుత్వం గురిచేసిందని మాలలపై ప్రభుత్వాలకు ఇంత కక్ష తగదని అన్నారు. జీవో 99 ద్వారా ఒక ఉద్యోగం కూడా మాలలకు దాని అనుబంధ 26 కులాలకు రావడంలేదని, తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మా గొంతుక ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీలో తను మాట్లాడటం హర్షణీయమని తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో జీవో నెంబర్ 99 ని సవరించి 20 ఏళ్లలోపు రెండు రోస్టర్ పాయింట్లు గ్రూప్ 3 కి కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇటీవల కుల అహంకారానికి బలైన చిన్నారికి నివాళులు అర్పిస్తూ నాగర్ కర్నూల్ సంఘటనకు పాల్పడిన అగ్రవర్ణాల పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, కార్యదర్శి జన్ను సాంబయ్య, నాయకులు బొల్లం రామ్ కుమార్, పనికల శ్రీనివాస్, సంపతి రఘు, పాలడుగు నరసయ్య, గొర్రె రమేష్, ముల్లం రాజ్ కుమార్, సాదు కుమారస్వామి, ఆరే కిషోర్, గంగాధర్, ఉసిల్ల దయాకర్, గరిగే అనిల్, జగపతి, అంకుష్, రవి, ఉసిల్ల ఉదయ్, రాకేష్, భరత్, కడారి కుమార్, కాళేశ్వరం రాము తదితరులు పాల్గొన్నారు.

